మీకు ఆస్థి ఉండి
తగినంత రుణ సదుపాయం
పొందలేక పోతున్నారా?
ఉచిత సలహాలకై
మమ్మల్ని సంప్రదించండి
6303988189



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్






RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 7 విశాఖపట్నం, 8 అక్టోబరు 2022 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## పౌర సరఫరాలపై అధికారులతో మంత్రి సమీక్ష



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ధాన్యం సేకరణలో రైతులకు లబ్ధి చేకూరాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అధికారులకు స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ హెచ్. అరుణ్ కుమార్, పౌర సరఫరాల సంస్థ మేనేజింగ్ డ్కెరెక్టర్ వీర పాండ్యన్‌లతో కలసి ఉత్తరాంధ్ర జిల్లాల పౌర సరఫరాల శాఖ, పౌర సరఫరాల సంస్థ, లీగల్ మెట్రాలజి, విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం సేకరణ పై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని, మిల్లర్లకు సంబంధం లేకుండా రైతుల వద్ద నుండి ధాన్యం సేకరణ చేయాలని చెప్పారు. మిల్లర్లు ధాన్యం సేకరణ పై రైతులకు పలు కారణాలు చూపి ధరలు తగ్గించే అవకాశం ఉందన్నారు. రైతులకు నష్టం కలుగరాదని, రైతులకు మేలు జరగాలన్నది ముఖ్యమంత్రి ఆశయమన్నారు. వే బ్రిడ్జి లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ప్రభుత్వ ఆదేశాలు పక్కాగా అమలు చేయాలన్నారు. ధాన్యం సేకరణ పై ఏ ఒక్కరు అలసత్వం వహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. మనం తీసుకున్న చర్యల ఫలితంగా రైతులకు లబ్ధి చేకూరాలన్నారు. పార్వతీపురం మన్యం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల బోర్డర్ ల నుండి ఒక్క ధాన్యం గింజ తరలి రాకుండా పక్కా ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం సేకరణకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. మిల్లర్లకు సంబంధం లేకుండా రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు బాధ్యత అధికారులదేనన్నారు. మిల్లులను తరచు ఇన్ స్పెక్షన్ చేయాలని చెప్పారు. ప్రతి నెలా డిఎస్ఓ, డిఎం, లీగల్ మెట్రాలజీ అధికారులు ఎన్ని ఇన్ స్పెక్షన్ లు చేశారో ఆ వివరాలను కమీషనర్, ఎండిలకు పంపాలన్నారు. ప్రతీ నెల బియ్యం సరఫరా చేసే వాహనాలు ఇంటింటికి వెళ్ళలేని పరిస్థితిలో సచివాలయం వద్ద ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజలకు చేరువగా ఉండాలన్నారు.

వివిధ కారణాల రీత్యా రైస్ కార్డులు కోసం దరఖాస్తులు చేసుకుంటే, ఆ దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. రైస్ కార్డ్ ల కోసం ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని ఆదేశించారు. రైస్ కార్డులు లబ్ధిదారులకు మంజూరులో ఏమైనా సమస్యలు ఉంటే కారణాలు తెలియజేయాలన్నారు. లీగల్ మెట్రాలజీ అధికారులు మాల్స్, ఎరువుల షాపులు, పెట్రోల్ బంకులు తనిఖీలు చేసి కేసులు నమోదు చేసినట్లు చెబుతూ లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులను మంత్రి అభినందించారు. బంగారం షాపులను కూడా తనిఖీలు చేయ నున్నట్లు వివరించారు. ఫలితంగా ప్రజలకు మేలు జరిగేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. తరచు తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశానంతరం మార్పు కనిపించాలని చెప్పారు.

పౌర సరఫరాల శాఖ కమిషనర్ హెచ్. అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఖరీఫ్ సందర్భంగా వచ్చే ధాన్యం సేకరణపై ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, ఏ విధమైన సహకారం అవసరమో తెలియజేయాలని అధికారులకు సూచించారు. రైతుల వద్ద నుండి ధాన్యం సేకరణ ఏ విధంగా చేయాలనే అంశాలపై ఆయన వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ధాన్యం సేకరణ పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు. ఏ విధమైన తప్పిదాలు జరగకుండా ధాన్యం సేకరణ పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాలు అమలు చేయడంలో అలసత్వం వహిస్తే సంబంధిత అధికారులదే బాధ్యతన్నారు. సందేహాలు ముందుగానే తెలియజేయాలని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు నష్టం లేకుండా చూడాలని తెలిపారు. మిల్లర్లు రైతులకు కాంటాక్ట్ ఉండరాదన్నారు. అందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు.ప్రభుత్వ పథకాలు అమలు చేసే బాధ్యత అధికారులపై ఉందన్నారు. పథకాల అమలులో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పౌర సరఫరాల అధికారులు డిఎం, డిఎస్ఓ లు డిఎంలు నెలలో ఎన్ని షాపులు, షాపింగ్ మాల్స్‌ఎన్ని చేశారో వివరాలను తెలియజేయాలని ఆదేశించారు. రైతులకు కావాల్సిన గన్నీ బ్యాగ్స్ అధికారులే సరఫరా చేయాలని చెప్పారు. సంబంధిత రైతు భరోసా కేంద్రాల్లో నే నిల్వ ఉంచుకోవాలన్నారు. పక్క రాష్ట్రాల రైతుల వద్ద ధాన్యం తక్కువ రేటుకు కొనుగోలు చేసి ఆంధ్రప్రదేశ్ లో రైతుల పేర్లపై అమ్మకాలు జరిపే అవకాశాలు ఉన్నాయని కమీషనర్ అరుణ్ కుమార్ తెలిపారు. ఈ క్రాప్ లో నమోదు చేసిన రైతులు వద్దే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు.

పౌర సరఫరాల (మిగతా 2లో)

## విశాఖలో పరిపాలన రాజధానిపై మంత్రి అమర్‌నాథ్ నేతృత్వంలో తీర్మానాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విశాఖను పరిపాలన రాజధానిగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూమండల సమావేశం తీర్మానం చేయాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల కార్యాలయం సమావేశ మందిరంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొర్లి సూరిబాబు అధ్యక్షతన మండల సమావేశం సమావేశంలోమంత్రి అమర్నాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కాగా ఈ ప్రతిపాదన పట్ల బీజేపీ ఎంపీటీసీ సదరం నాగేశ్వరరావు మాత్రం అభ్యంతరం వ్యక్తం చేశారు. రాజధాని విషయంలో ద్వంద వైఖరి ఉండకూడదని మంత్రి అమర్నాథ్ అన్నారు. సమావేశంలో ఎంపిటిసిలు మండలంలో రోడ్ల దుస్థితిపై, ఎన్టీఆర్ వైద్యాలయం లో వైద్యుల భర్తీ విషయంలో సమస్యలను తెలిపారు. త్వరలో ఎన్టీఆర్ వైద్యాలయంలో పూర్తిస్థాయిలో సిబ్బంది నియామకం జరుగుతుందని, వర్షాల కారణంగా రోడ్ల నిర్మాణం వర్షాలు తగు ముఖం పెట్టిన తర్వాత రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. హైవే రోడ్డు నిర్మాణం కొనసాగుతున్నందున సుంకరమెట్ట నుండి జలగల మధుము రోడ్డు నిర్మాణం పూర్తిస్థాయిలో చేపట్టడం లేదని, త్వరలో రోడ్లు ప్యాచ్ వర్క్లు చేపట్టడం జరుగుతుందన్నారు. హైవే నిర్మాణం పూర్తి అయిన వెంటనే 16 కోట్ల రూపాయలతో పక్కా రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు. త్వరలో జరగనున్న శాసన మండలి ఎన్నికలలో పట్ట బద్రులందరూ తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని, ఈ నెలాఖరు వరకు ఓటు ఎన్రోల్మెంట్ జరుగుతుందని ఆయన తెలిపారు. సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బి.వి. సత్యవతి మాట్లాడుతూ నిరుద్యోగ యువకులు ప్రభుత్వం కల్పిస్తున్న సబ్సిడీలను వినియోగించుకొని చిన్నచిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.ఎన్టీఆర్ వైద్యాలయంలో ఇప్పటికే జనరల్ సర్జన్, ఎముకల వైద్యుడు, నేత్ర సంబంధిత వైద్యులను ఇఎన్టి వైద్యులను ఏర్పాటు చేయడం జరిగింది. సుపరి పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్యా వైద్యానికి ఎంతో ప్రాధాన్య తీస్తున్నారని, అందులో భాగంగా మంత్రి అమర్నాథ్ తను కోరిన వెంటనే వైద్యుల భర్తీకి చర్యలు తీసుకున్నారు. అక్టోబర్ అంతానికి వైద్యాలయంలో పూర్తిస్థాయిలో వైద్యుల నియామకం జరుగుతుందన్నారు. పూడిమడక రోడ్డు వద్ద ఫ్లైఓవర్, కొప్పాక వద్ద హైవే రోడ్డు నిర్మాణం వల్ల రోడ్ల నిర్మాణంలో కాస్త జాప్యం జరుగుతుందని, వీటి నిర్మాణాలు పూర్తీ అయితే రోడ్ల నిర్మాణంలో పూర్తి అవుతాయన్నారు. ఆర్ అండ్ బి వారు తాత్కాలికంగా రోడ్ల ప్యాచ్ వర్క్ ను చేపడుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలు పిల్లలకు పౌష్టిక ఆహారం అందించేందుకు శ్రద్ధ వహించాలన్నారు. సమావేశంలో అధికశాతం ఎంపీటీసీలు వైద్యం (మిగతా 2లో)

## తెదేపా ఎమ్మెల్సీ అభ్యర్థిగా చిన్ని కుమారి లక్ష్మి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి తమ అభ్యర్థిని ప్రకటించింది. జీవీఎంసీ 2వ వార్డు కార్పొరేటర్, తెలుగుదేశం పార్టీ ఫ్లోర్‌లీడర్‌గా పనిచేస్తున్న గాడు చిన్నికుమారి లక్ష్మిని పార్టీ అభ్యర్థిగా ప్రకటిస్తూ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చంనాయుడు శుక్రవారం నాడు ప్రకటన విడుదల చేశారు.

గాడు చిన్నికుమారి లక్ష్మి విద్యావంతురాలు రెండుసార్లు పోస్టుగ్రాడ్యుయేషన్ చేశారు. ఎంఏ బీఈడీ చేసిన చిన్ని కుమారి లక్ష్మి భీమునిపట్నం మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా కూడా కొనసాగారు. తెలుగుదేశం పార్టీకి సీనియర్ నాయకుడైన గాడు అప్పలనాయుడు తొలి నుండి తన భార్యను రాజకీయాల్లో ప్రవేశపెట్టి స్థానిక ప్రజలకు సేవలు అందిస్తూ ఉభయులూ వేలాది మంది బడుగు బలహీన వర్గాలకు ఆదర్శప్రాయులుగా ఎదిగారు. ఒకపక్క కులబలం, మరొక పక్క ధన బలం, వీటిని మించి పార్టీ బలం, అన్నిటికీ తోడు అభిమానుల బలం కలిగిన చిన్నికుమారి లక్ష్మి వైసీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు గట్టి పోటీ ఇవ్వగలరని తెలుగుదేశం వర్గాలు చెబుతున్నాయి. సీతంరాజు సుధాకర్ తూర్పుగోదావరి జిల్లాకు చెందినవాడై విశాఖలో స్థిరపడగా చిన్నికుమారి లక్ష్మికి స్థానిక రాజకీయ నేతగా మంచిపేరుంది. బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్‌గా మాత్రమే అతి కొద్ది మంది బ్రాహ్మణులకు పరిచయమున్న సుధాకర్ కంటే చిన్నికుమారి లక్ష్మి అనేక రెట్లు అధికంగా ప్రజా సంబంధాలు కలిగి ఉన్నారు.

## మిస్సింగ్ కేసును ఛేదించిన పోలీసులు



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** చింతపల్లి మండలం అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని కుడుము సారి పంచాయతీ సంపంగిపుట్టు గ్రామానికి చెందిన చెదల కాంతమ్మకి అదే గ్రామానికి చెందిన వండలం గోపాల్ తో 2021 సం.లో పెళ్లి సంబందం చూసారు. అయితే వండలం గోపాల్ జి మాడుగుల మండలం లువ్వాసింగి పంచాయతీ చిట్టంపుట్టు గ్రామానికి చెందిన కోరాబు లక్ష్మిలు గత ఐదేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. చెదల కాంతమ్మను పెళ్లి సంబంధం చూసినప్పటి నుండి వండలం గోపాల్ తో కాంతమ్మ చనువుగా ఉంటూ లక్ష్మి తో కలవడానికి ఆంక్షలు విధించింది, దానితో కోరాబు లక్ష్మి వండలం గోపాల్ ని నన్ను ప్రేమించి ఆమెతో ఎలా పెళ్లి సంబంధం చూస్తావు, నీ పేరు రాసి నేను చనిపోతానని గోపాల్ ని బెదిరించి, మన ఇద్దరం కలిసి ఉండాలి అంటే చెదల కాంతమ్మ అడ్డు తొలిగించాలని గోపాల్ పై లక్ష్మి ఒత్తిడి తెచ్చింది. దాని కోసం వారిద్దరూ గత ఏడాది వినాయక చవితికి ఒక నెల రోజులు ముందు లక్ష్మి ఇంటి వద్ద ఇరువురు కుర్చోని వినాయకచవితి రోజు అయితే రెండు గ్రామాల ప్రజలు మండపాల దగ్గర ఉంటారని, ఆ రోజు లక్ష్మి ఇంటికి చెదల కాంతమ్మని తీసుకొనివచ్చి చంపుటకు పధకం పన్ని వారి పథకం ప్రకారం గత ఏడాది సెప్టెంబర్ 10 న వినాయక చవితి రోజున కోరాబు లక్ష్మి, చెదల కాంతమ్మ ఇంటికి వెళ్లి గోపాల్ ని పెళ్లి చేసుకో, నేను మీ మధ్య ఉండనని కాంతమ్మకు నమ్మబలికిన లక్ష్మి తనను ఇంటివరకు దిగబెట్టమని అడగడంతో కాంతమ్మ లక్ష్మిలు మధ్యాహ్నం ఆ దినం ఒంటి గంటకు కాంతమ్మ ఇంటి దగ్గర బయలుదేరి నడుచుకుంటూ చిట్టంపుట్టు లో గల లక్ష్మి ఇంటికి చేరుకొని, ఆ సమయంలో లక్ష్మి తల్లి, చుట్టుపక్కల గృహాలకు చెందిన వారు వినాయక మండపానికి పూజకు వెళ్లడం వలన ఆ చుట్టుపక్కల ఎవరూ లేనందున, సుమారు మధ్యాహ్నం 02.30 గంటలకు లక్ష్మి ఇంటిలో చెదల కాంతమ్మ కూర్చొని ఉండగా, పథకం ప్రకారం లక్ష్మి, గోపాల్ లు అప్పటికే సిద్ధంగా ఉంచిన ఇనుప గొడ్డలి వెనుక పిడి భాగంతో బలంగా కాంతమ్మ తల వెనుక బాగంలో లక్ష్మి కొట్టగా కాంతమ్మ క్రింద పడి అమ్మా! అని అరిచి గిలగిల కొట్టుకుంటూ ఉండగా, ఇంతలో ఇంటి బయట కాపలాగా ఉన్న గోపాల్, కాంతమ్మ ఆర్తనాదాలు విని వెంటనే ఇంట్లోకి వెళ్లి కాంతమ్మ నోరు, ముక్కును ఊపిరి ఆడకుండా చేయడంతో పాటు లక్ష్మి మరలా గొడ్డలితో మరోసారి బలంగా కాంతమ్మ తలపై కొట్టగా ఆ యువతి అక్కడికక్కడే మరణించింది, కాంతమ్మ శవం (మిగతా 2లో)


మోహన వెంకట రెస్ట్ హోమ్స్ (రి)
ప్రశాంతినగర్, తిరుపతి: ఫోన్ : 9393932718
మీరు ప్రతీఏటా తిరుపతి-తిరుమల పుణ్యక్షేత్రంలోని శ్రీవేంకటేశ్వర, పద్మావతి అమ్మవార్ల దర్శనం ఇష్టంగా చేసుకుంటూ ఉంటారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల కారణంగా ఇప్పుడు తిరుపతిలో గాని, తిరుమలలో గాని వసతి చాలా కష్టమవుతోంది.
ఇలాంటి సమస్యకు పరిష్కారంగా తిరుపతిలో (బస్‌స్టాండ్ రైల్వేస్టేషన్‌లకు కేవలం 8.5 కి.మి. దూరంలో) ప్రకృతి వనరులతో 14 ఎకరాల స్థలంలో ప్రశాంతినగర్ నిర్మాణంలో ఉంది.
అనేక అధునాతన సౌకర్యాలతో సుమారు 500 స్టూడియో అపార్ట్‌మెంట్లు మీకు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే 40 అపార్ట్‌మెంట్లతో ఒక బ్లాక్ సిద్ధంగా ఉంది. 24x7 రవాణాసౌకర్యం కూడా యాజమాన్యం కల్పించింది.
సంవత్సరానికి 5 రోజులు ఈ సుఖప్రదమైన ఆవాసం పొందడానికి మీకు ఇప్పుడు చక్కని అవకాశం లభిస్తోంది. కేవలం ఒక లక్షరూపాయలు (+ 18శాతం జీఎస్టీ చెల్లించి) ఒక సింగిల్ బెడ్ అపార్ట్‌మెంట్‌ను మీరు ఒక సంవత్సరంలో 5 రోజులు చొప్పున 12 ఏళ్ల పాటు వినియోగించుకోవచ్చును.
లభించే సదుపాయాలు : ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ సదుపాయం. 24x7 రవాణా సౌకర్యం. మీరు స్వయంగా కూడా వాహనాలు నడపవచ్చు, (2,4 వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు) 24x7 క్లినిక్, గదిలో ఫ్రిజ్, మంచం, పరుపు, ఏసీ, సోఫా, టేబుల్, ఎల్‌పీజీ స్టౌ, గిన్నెలతో సహా కిచెన్.
పూర్తి శాఖాహార భోజన, ఫలహారశాల, అన్నిరకాల వస్తుసామాగ్రి దుకాణములు, వాకింగ్ ట్రాక్, ఈతకొలను, ఔషధ మొక్కలతో కూడిన వనసంపదల ఉద్యానవనం. అహ్లాదకరమైన ఆధ్యాత్మిక సంగీతభరిత వాతావరణం, ఉచిత వైఫై లభిస్తాయి.
24×7 రక్షణ, లాండ్రీ, ఇతర సేవలు లభిస్తాయి.
వివరములకు సంప్రదించండి.
9393949345, 8247526179

# నేడు, రేపు కుళాయిలు ద్వారా నీరు సరఫరా ఉండదు

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** నేడు,రేపు కుళాయిలు ద్వారా త్రాగునీటి సరఫరా నిలిపివేయనున్నట్లు భీమిలి జోనల్ కమీషనర్ పి.వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు.

శుక్రవారం తాటిపూడి జలాశయం నుంచి తగరపువలస దగ్గర గోస్తనీనదిలోకి నీరు విడుదల చేయడం వలన నదిలో నీటిమట్టం పెరిగి సామయ్యవలస,నగరపాలెం వద్ద ఉన్న ఇంఫిల్టరేషన్ వెల్స్ పూర్తిగా మునిగిపోయాయనీ చెప్పారు. దాంతో పంపంగ్ చేయు నీరు బురద రంగులోకి మారడంతో తాత్కాలికంగా పంపంగ్ నిలిపివేసినట్లు తెలిపారు. అందువలన శని,ఆదివారం లలో కుళాయిలు ద్వారా త్రాగు నీరు సరఫరా చేయుటకు అంతరాయం ఏర్పడుతుందనీ అన్నారు. త్రాగునీరు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయనున్నట్లు చెప్పారు. 1,2 వార్డుల ప్రజలు కె.శ్రీనివాసరావు ,830303031,3 వ వార్డ్ ప్రజలు డి.హరి, 6300389896 నంబర్లను సంప్రదించాలనీ కోరారు.

# టిడిపి సీనియర్ నాయకులు పైల ఇక లేరు



**అరిలోవ, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థక కార్యకర్త, 3 వ వార్డు మాజీ అధ్యక్షులు, రాష్ట్ర వయోవృద్ధుల , దివ్యాంగుల కార్పొరేషన్ డైరెక్టర్, 3 వ వార్డు జన్మభూమి కమిటీ మెంబెర్ ఐనా పైల నాగేశ్వరరావు (74) శుక్రవారం అనారోగ్యంతో చనిపోయారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతి కి లోనియ్యారు. సుందర్ నగర్‌లో ఉన్న ఆయన భౌతికకాయం వద్దకు వెళ్లి తెలుగుదేశం పార్టీ జెండాను కప్పారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అనుభంద సంస్థ ఇంచార్జ్ నజీర్, రాష్ట్ర ఆర్గనిజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు, 10 వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్, తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు , 9 వ వార్డు ఇంచార్జ్ బుడు మూరి గోవింద్, పార్లమెంట్ ఆర్గనిజింగ్ కార్యదర్శి ఒమ్మి పోలరావు, పార్లమెంట్ కార్యదర్శి, పార్లమెంట్ కార్యదర్శి కృష్ణం రాజు, 11 వ వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు,12 వ వార్డు అధ్యక్షులు గాడి సత్యం, ఐటీడీపి ఇంచార్జ్ బాదరు బాలరాజు అధికసంఖ్యలో కార్యకర్తలు పాల్గొని అంతిమ సంస్కరణ కార్యక్రమాన్ని పూర్తి చేసారు. పైల నాగేశ్వరావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు . ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనంపై కలెక్టర్ సమీక్ష

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంలో నాణ్యతను పాటించడంతోపాటు సమయానికి విద్యార్థులకు భోజనం అందేలా క్షేత్రస్థాయి అధికారులు పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కాకినాడ కలెక్టరేట్లో పాఠశాల విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం కార్యక్రమం తదితర అంశాలపై జిల్లా కలెక్టరు కృతికా శుక్లా.. జిల్లా విద్యాశాఖ, పెద్దాపురం డివిజన్ మండల విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించే విధంగా అధికారులు చూడాలన్నారు. ఇందుకు క్షేత్రస్థాయి అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను పర్యవేక్షించాలని కలెక్టరు ఆదేశించారు. ప్రధానంగా పాఠశాల విద్యార్థులకు చిక్కి, కోడిగుడ్డు ప్రతిరోజు సక్రమంగా పంపిణీ చేసే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే పాఠశాల విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమం చేపడుతున్నందున ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టరు అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.సుభద్ర, పెద్దాపురం డిఎల్డీవో కె.ఎస్.వి.ప్రసాదు రావు, వివిధ మండలాల ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# కుల వివక్ష చూపిస్తే సహించేది లేదు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కుల వివక్ష చూపిస్తే సహించేది లేదని, దర్యాప్తుజరిపి భాద్యులను శిక్షిస్తామని ఎస్.సి కమిషన్ మెంబరు చెల్లెం అనందప్రకాష్ అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్.సి లకు రాజ్యాంగం నుండి వచ్చే హక్కులను కాపాడతామని, అవి అమలవుతున్నది, లేనిది పర్యవేక్షిస్తామన్నారు. అదే విధంగా దళితులకు విద్య, వైద్యం, న్యాయం చేరువయ్యేలా కృషి చేస్తామన్నారు. ఎస్.సి సబ్ ప్లాన్ కు కేటాయించిన నిధుల కంటే అదనంగా ఎస్.సి ల అభ్యున్నతికి నిధులు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. ఎస్.సి బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. సంక్షేమ పథకాలలో దళితులకు, బడుగు, బలహీన వర్గాలకు అగ్రస్థానం లబిస్తున్నదన్నారు. ప్రభుత్వం అవినీతికి తావులేని పారదర్శకమైన పరిపాలన ప్రజలకు అందిస్తోందన్నారు. అందులో భాగంగంగానే సచివాలయాలలో యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించి ప్రజలకు పలు సేవలను చేరువ చేయడం జరిగిందన్నారు. పేద, బడుగు బలహీన వర్గాలకు ఆరోగ్య శ్రీ ద్వారా అనేక వేల మందికి ఉచిత వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఎస్.సి లపై దాడులు గాని, వివక్షత చూపించిన వారిపై ఎస్.సి కమిషన్ విచారణ జరిపి చర్యలు తీసుకుంటుందన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయాలి





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి మండలి ఈ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుండి నవరత్నాల పేరుతో అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టారన్నారు. వివిధ సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి అర్హులైన ప్రతి ఒక్కరికి అయా సంక్షేమ పథకాలు తప్పక అందే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. అదే విధంగా ప్రజలకు అవసరమైన అభివృద్ధి పథకాలను మంజూరుకు నివేదికలు సిద్ధం చేసి అందరికీ ఉపయోగపడే లా వేగంగా నిర్మాణాలు పూర్తిచేయాలన్నారు.

వివిధ శాఖల ప్రగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించారు. ఆయా శాఖల అధికారులు తమ శాఖ ద్వారా చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పనులను వివరించారు. వ్యవసాయ, నీటి పారుదల, గృహ నిర్మాణం, వైద్య ఆరోగ్యం, తాగునీటి సరఫరా, పౌర సరఫరాలు మొదలైన శాఖల పనితీరును క్షుణ్ణంగా సమీక్షించారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేస్తూ వైద్యులు సిబ్బంది యొక్క పనితీరును మరింత మెరుగు పర్చాలన్నారు. జిల్లాలో జలాశయాలు నిండుగా ఉన్నాయని, సాగుకు ఆటంకం లేకపోయినా వాగులు వంకలు పొంగి పంట నష్టం జరిగే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షపాతాన్ని బట్టి జలాశయాల లో నీటి మట్టాలను స్థిరంగా ఉండేలా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ధాన్యం సేకరణ వీలైనంత వేగంగా జరిగేలా చూడాలన్నారు. ముందుగా మిల్లర్ల తో మాట్లాడి పంట కోతకు వచ్చే సమయానికి కొనుగోళ్లకు సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాల గృహనిర్మాణం గూర్చి హౌసింగ్ ఎస్ ఈ వివరించారు. జిల్లాలో నీటిపారుదల గురించి, తాగునీటి సరఫరా ల గురించి ఆయా శాఖల ఇంజనీరింగ్ అధికారులు తెలియజేశారు. ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు జవాబులు చెప్పారు.

పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ పథకాల అమలులో నిధుల సమస్య ఏదైనా ఉత్పన్నమైనప్పుడు సంబంధిత ఉన్నతాధికారులు లేదా మంత్రులకు వెంటనే తెలియజేయాలన్నారు.

జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ వివిధ శాఖలకు సంబంధించిన ప్రగతిపై క్లుప్తంగా తెలియజేయాలన్నారు. మంత్రులు ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలన్నారు. వివిధ శాఖలకు సంబంధించి అదనపు సమాచారాన్ని, చేపట్టిన చర్యలను గురించి ఆయన వివరించారు.

ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ జె. సుభద్ర, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అనకాపల్లి ఎంపీ డాక్టర్ బి వి సత్యవతి శాసనమండలి సభ్యులు వరదు కళ్యాణి డిసిసిబి చైర్పర్సన్ చింతకాయల అనిత పాయకరావుపేట నర్సీపట్నం శాసనసభ్యులు గొల్ల బాబురావు పెట్ల ఉమాశంకర్ గణేష్ జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ ముఖ్య ప్రణాళిక అధికారి రామారావు వ్యవసాయ శాఖ జెడి లీలావతి డి ఎం హెచ్ వో డాక్టర్ హేమంత్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మంచికి, మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం కోవెల రాము



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ మంచి అప్తుడుని కోల్పోయిందని, ఆదర్శప్రాయుడు,మంచి మనసున్న వ్యక్తి వెలవలపల్లి రామారావు ( కోవెల రాము ) అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు.

భీమిలిలో ఉన్న ఆయన స్వగృహం నందు వెలవలపల్లి రామారావు స్వర్గస్తులయ్యారని తెలుసుకున్న గంటా నూకరాజు వారి కుటుంబ సభ్యులనపరామర్శించారు. శుక్రవారం జరిగిన అంత్యక్రియల్లో పాల్గొని పూలమాలలు, తెలుగుదేశం పార్టీ జెండాను కీ. శే. వెలవలపల్లి రామారావు పార్థివదేహంపై ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం గంటా నూకరాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి నేటివరకు పార్టీ క్రియాశీల సభ్యునిగా వ్యవహరించి, పార్టీ పటిష్టకు విశేష సేవలందించారని అన్నారు. తెలుగుదేశం పార్టీ అంటే ఎనలేని ఇష్టం, గౌరవమని అన్నారు. శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయం అర్చకులుగా, సౌమ్యుడిగా, మంచి మనసున్న వ్యక్తిగా అందరికి సుపరిచితులని అన్నారు. భీమిలి పట్టణం ఒక మంచి మనసున్న అప్తుడిని కోల్పోయిందని గంటా నూకరాజు అన్నారు. కీ. శే. వెలవలపల్లి రామారావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం కల్పించాలని గంటా నూకరాజు కోరారు.

శ్రద్ధాంజలి ఘటించిన వారిలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెంటపల్లి యోగీశ్వరరావు, మారోజు సంజీవకుమార్, గండిబోయిన పోలిరాజు, కొక్కిరి అప్పన్న, కంచెర్ల కామేష్ తదితరులు ఉన్నారు.


శనివారం 8-10-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
ఆశ్వీయుజ మాసం

తిథి : చతుర్ధశి రా. 03.33
నక్షత్రం : పూర్వాభాద్ర సా. 05.10
వర్జ్యం : రా.02.26 ల 03.58 వ



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.
సెల్ : 9440537607


# ఘనంగా ముగిసిన కామాక్షి అమ్మవారి ఉత్సవాలు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెం లో విధానందొడ్డిలో వెలసిన శ్రీ కామాక్షమ్మ అమ్మవారి ఆలయంలో ఘనంగా ముగిసిన దేవీ నవరాత్రి మహోత్సవాలు అమ్మవారి ఊరేగింపు అనుపు మహోత్సవం మేళ తాళాలు మంగళ వాయిద్యాల మధ్య భక్తి గీతాలు పాటలతో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో, పట్టణ విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కోసూరి మన్మధరావు. దోసూరు చంద్రశేఖర్. కోశాధికారి, కడియం రామకృష్ణ, పట్టణ విశ్వబ్రాహ్మణసంఘం సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రభాస్ ఆదిపురుష్ ట్రైలర్ లాంచ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ కథానాయకుడు ప్రభాస్ హీరో గా దక్షిణాది భాషాలన్నింటిలో తెరకెక్కుతున్న ఆదిపురుష్ చిత్రం ట్రైలర్ లాంచ్ కార్యక్రమం అనకాపల్లి ప్రభాస్ అభిమాన సంఘ నాయకులు,అభిమానులు మధ్య వైభవంగా స్థానిక పర్తిసాయి థియేటర్లో జరిగింది...ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా ప్రభాస్ అభిమాన సంఘ నాయకులు జీ.వి.యల్ యన్ రాజు,మాట్లాడుతూ సంక్రాంతి కానుకగా వచ్చే ఏడాది విడుదల అవుతున్న ఈ చిత్రం మరో బాహుబలి లా అమోఘమైన విజయాన్ని సాధిస్తుంది అని అన్నారు...ఈ సందర్భంగా అనకాపల్లి పట్టణ ప్రభాస్ అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ ని థియేటర్ మేనేజర్ సతీష్,ఏజెంట్ మూర్తి కట్ చేసి అభిమానులకి పంపిణీ చేసారు... ఈ కార్యక్రమంలో పట్టణ ప్రభాస్ ఫాన్స్ అధ్యక్షుడు పెనుమత్స సతీష్ వర్మ,కాండ్రేగులజోగేంద్ర,ఆంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ కన్వీనర్ పి.చందు,బుద్ధ శ్రీను,నారి,అశోక్,సాయి,అభి,మురళి,సత్యనారాయణరాజు, నాగు తదితరులతో పాటు వందలాది అభిమానులు పాల్గొని రామ నినాదంతో థియేటర్ ని హోరెత్తించారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### పౌర సరఫరాలపై అధికారులతో మంత్రి సమీక్ష

సంస్థ ఎండి వీరపాండ్యన్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలలో భాగంగా పౌర సరఫరాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు వివరించారు. క్షేత్రస్థాయిలో సరఫరా జరుగుతున్న రేషన్ పంపిణీ, షాపింగ్ మాల్స్, పెట్రోల్ బంకులను రాష్ట్ర మంత్రి తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ధాన్యం సేకరణ, పౌర సరఫరాలు, ఎఫ్ పి షాపులు, రైస్ కార్డ్ సర్వీసులు, పరీశీలనలు, తదితరమైన వాటిపై అధికారులతో సమీక్షించారు. ధాన్యం సేకరణలో డిఎం, డిఎస్ఓ లు, లీగల్ మెట్రాలజి శాఖ అధికారులు పాల్గొనాలన్నారు. ధాన్యం సేకరణకు సంబంధించి సిబ్బంది ఏర్పాటు, శిక్షణ, వే బ్రిడ్జి లు ఏర్పాటు, గన్నీ బ్యాగ్స్, తదితర వాటిని పవర్ పాయింట్ ద్వారా వివరించారు. జిల్లాల వారీగా ఆయన సమీక్షించారు. తహసీల్దార్ ఆధ్వర్యంలో మండల కమిటీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. కమిటీ ఏర్పాటు తర్వాత శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ప్రక్క రాష్ట్రాల నుండి బిల్లులు లేకుండా ధాన్యం, బియ్యం వచ్చే వాటిపై విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ దృష్టి సారించాలని కమిషనర్ అరుణ్ కుమార్ ఎస్పీకి సూచించారు.

అనకాపల్లి, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, శ్రీకాకుళం జిల్లాల జాయింట్ కలెక్టర్ లలో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు అంశాలపై చర్చించారు.

ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.వి. విశ్వనాథన్, విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ ఎస్పీ స్వరూపిణి, శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల డిఎస్ఓ, డిఎంలు, లీగల్ మెట్రాలజి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### విశాఖలో పరిపాలన రాజధానిపై మంత్రి అమర్‌నాథ్ నేతృత్వంలో తీర్మానాలు

రోడ్ల దుస్థితి అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ పట్ల ఆరోపణలు చేశారు. మండలంలో చాలా మేరకు అంగన్వాడీ కేంద్రాలు చేరుకున్నందున పునర్ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని ఎంపీటీసీలు సర్పంచులు కోరారు. అంగన్వాడి భవనాలకు మరమ్మతులకు నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తామని ఎంపీపీ సూరిబాబు హామీ ఇచ్చారు. వర్షాలు తగ్గిన వెంటనే రోడ్ల నిర్మాణాలు కూడా చేపడతామని ఆయన తెలిపారు. గోవాడకు చెరుకు సరఫరా చేసేందుకు వెంకుపాలెంలో ఏర్పాటు చేయాలని ఎంపీటీసీ రాపేటి నాగేశ్వరరావు కోరారు. గొలగాం పాఠశాలలో ఉపాధ్యాయులను ఏర్పాటు చేయాలని విన్నవించుకుంటున్న విద్యాశాఖ అధికారి పట్టించు కావడంలేదని ఎంపిటిసి నారిపల్లి చంద్రశేఖర్ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు.ఈ ప్రాంతానికి ఉన్న ఒకే ఒక్క పరిశ్రమ తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ అని వైసిపి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఫ్యాక్టరీ ఆధునికరించి ఈ ప్రాంత రైతంగాన్ని ఆదుకోవాలని బిజెపి ఎంపిటిసి మంత్రిని కోరారు. సమావేశంలో అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పలకా యశోద, జడ్పీపీ వైస్ చైర్మన్ బివి సత్యవతి, వైస్ ఎంపీపీలు వెల్లూరి సూర్య కుమారి, ఐతా ఆనందరాం, ఎంపీడీవో చంద్రశేఖర్ ఆర్ డబ్ల్యు డీ ఈ బొడ్డెడ నాగేశ్వరరావు, పరిశ్రమల శాఖ జిఎం శ్రీధర్, ఐ సి డి ఎస్, వ్యవసాయ శాఖ ఎంపీటీసీలు సర్పంచులు తదితర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

### మిస్సింగ్ కేసును చేదించిన పోలీసులు

ఎవ్వరికీ దొరకకూడదని, లక్ష్మి ఇంటికి కుడివైపున బూసరి రంగారావు పసుపుదొడ్డిని అనుకోని ఉన్న పనసచెట్లు కిందన దుంపల కోసం తవ్విన గోతిలో గోపాల్, లక్ష్మిలు గుణపంతో మరో కొంచెం లోతు తవ్వి, కాంతమ్మ శవాన్ని రగ్గులో చుట్టి పూడ్చిపెట్టి ఎవరికీ అనుమానం రాకుండా తిరుగుతున్న నేపథ్యంలో కాంతమ్మ కనిపించకపోవడంతో కాంతమ్మ తల్లి నారాయణమ్మ లక్ష్మి మీద అనుమానంతో అన్నవరం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసింది. లక్ష్మి, గోపాల్ ల అనుమానస్పద ప్రవర్తనతో గ్రామ పెద్దలలో పంచాయతీ నిర్వహించగా లక్ష్మి, గోపాల్ లు పొంతనలేని సమాధానాలు చెప్పి తప్పించుకొని గత కొంతకాలంగా రాజమండ్రి దగ్గర ఆలమూరు లో చేపల చెరువులో పనిచేస్తున్నారని, అప్పటినుండి వారిద్దరి పై నిఘా ఉంచి సంపంగిపుట్టు, చిట్టంపుట్టు గ్రామాలలో లక్ష్మి, గోపాల్ ల గురించి విచారణ చేస్తూ, సాంకేతిక పరిజ్ఞానంతో అన్నవరం పోలీసులు వారిద్దరిని చాకచక్యంగా అరెస్ట్ చేసి ఏడాది కాలంగా పెండింగ్ లో ఉన్న మిస్సింగ్ కేసు మిస్టరీని చేదించి చంపి పూడ్చిపెట్టిన చెదల కాంతమ్మ మృతదేహాన్ని వెలికితీశారు. ఈ కేసు మిస్టరీని చేదించడం లో ప్రత్యేక ప్రతిభ కనబరచిన అన్నవరం ఎస్సై పీ సాయి కుమార్, సిబ్బంది జీ రమణమూర్తి, కన్నారావు, కొండం దొర, శంకర్రావు, రాము లను అల్లూరి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సతీష్ కుమార్, చింతపల్లి ఏ ఎస్ పి ప్రతాప్ శివ కిషోర్ లు ప్రత్యేకంగా అభినందించారు.

# మూడు రాజధానులకే తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది



**శ్రీకాకుళం:** ఏపీ మంత్రి ధర్మాన ప్రసాదరావు.. సంచలన వ్యాఖ్యలు చేశారు. మూడు రాజధానులకే తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ విషయంలో ఎలాంటి తర్జన భర్జనలకు చోటు లేదని చెప్పారు. అంతేకాదు.. వ్యక్తిగతంగా తాను మూడు రాజధానులకే మద్దతి స్తానని చెప్పారు. విశాఖను రాజధాని చేయడం కోసం తాను రాజీనామాకైనా సిద్ధమేనని మంత్రి ధర్మాన పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లా అరసవల్లిలో నిర్వహించిన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు."విశాఖ రాజధాని కోసం ఉద్యమం అవసరం. ఉత్తరాంధ్ర అభివృద్ధి వద్దు అంటే ఎలా అంగీకరిస్తాం. అరసవెల్లి వచ్చి అమరావతి రైతులు దేవుణ్ణి మొక్కుకుని వెళ్తే మాకు అభ్యంతరం లేదు. ఈ గడ్డ మీదికి వచ్చి మా అభివృద్ధిని అడ్డుకుంటే చూస్తూ ఊరుకోం. దశాబ్దాల తర్వాత వచ్చిన అద్భుత అవకాశం ఇది. టీడీపీ అధినేత చంద్రబాబు పెట్టుబడితో అమరావతి రైతులు పాదయాత్ర చేస్తున్నారు. సిక్కోలు జిల్లా వాసులు విశాఖ రాజధాని కోసం గట్టిగా నినదించాలి." అని విజ్ఞప్తి చేశారు.అంతేకాదు..ఉత్తరాంధ్ర కు చెందిన మంత్రులు అందరూ కూడా మూడు రాజధానులకే ముఖ్యంగా విశాఖను రాజధాని చేయడం కోసమే కట్టుబడి ఉన్నారని.. ధర్మాన తెలిపారు. విశాఖ రాజధాని అయితేనే.. ఉత్తరాంధ్ర ప్రజల తలరాతలు మారతాయని చెప్పారు.ఈ విషయంలో సీఎం జగన్ స్పష్టంగా ఉన్నారని.. లేనిదల్లా ప్రతిపక్షాలేనని చెప్పారు. ప్రజల అభివృద్ధి కోసం.. ప్రాంతాల అభివృద్ధి కోసమే.. మూడు రాజధానుల అజెండాను ఎంచుకున్నారని.. ఆయన వెల్లడించారు. అంతేకాదు.. దీనిని సాకారం చేసేందుకు.. సీఎం జగన్ ఎంత దూరమైనా వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మొత్తానికి ధర్మాన చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారడం గమనార్హం.

విశాఖ సమాచారమ్

శనివారం 8-10-2022

# గాయత్రి మంత్ర పఠనం

చాలా మందికి గాయత్రీ మంత్రమనేది ఒకటి వుందని తెలిసినా, అదేమిటో అసలు ఎలా జపించాలో తెలియదు.

కొందరికి మంత్రము తెలిసినా కాలంతోపాటు పరిగెడుతూ హడావిడిగా జీవితాలను గడపాల్సిరావటం వల్ల ఈ మంత్రాన్ని గబగబ బట్టీయం పట్టినట్టు మొక్కుబడిగా దేవుని ముందు అప్పగించేసి 'హమ్మయ్య ఈ రోజుకి చదివేసాను!' అనుకుంటారు.

నిజానికి గాయత్రీ మంత్రాన్ని అలా చదవకూడదు. అసలు గాయత్రీ మంత్రమేమిటో అది ఎలా జపించాలో తెలుపవలెనని నాయొక్క చిన్న ప్రయత్నం.

గాయత్రీ మంత్రము అంటే

ఓం భూర్భువస్సువః తత్ సవితుర్వరేణ్యం

భర్గోదేవస్య ధీమహి, ధియో యో నః ప్రచోదయాత్

ఇది మంత్రము. ఈ మంత్రాన్ని ఏకధాటిగా చదవకుండా మంత్రాన్ని నాలుగు చోట్ల ఆపి చదవాలి.

అది ఎలాగంటే

ఓం, భూర్భువస్సువః తత్సవితు ర్వరేణ్యం, భర్గోదేవస్య ధీమహి, ధియో యోనః ప్రచోదయాత్.

ఇలా మంత్రం మధ్యలో నాలుగు సార్లు ఆపి చదవాలి. ఈ మంత్రములో "ఓం" అనేది "ప్రణవము", "భూర్భువస్సువః" లోని భూ, భువః, సువః అనేవి "వ్యాహృతులు". వ్యాహృతులు అనేవి దివ్యశక్తిని కలిగిన పదాలు. ఇవి మూడు లోకాలను సూచిస్తాయి. "తత్" నుంచి మిగిలిన భాగాన్ని "సావిత్రి" అని అంటారు.

గాయత్రి మంత్రం లో 24 బీజాక్షరాలున్నాయి. వాటిని ఆధారం చేసుకుని నిర్మితమైన కొన్ని గొప్ప ఆలయాలను ఒకసారి అవలోకించుకుందాం.

1. కంచి కామాక్షి మందిరం లో అమ్మవారు మూలవిరాట్టుగా కూర్చుని ఉన్న మంటపాన్ని గాయత్రి మంటపం అంటారు. ఆ ప్రాకారంలో 24 స్తంభాలున్నాయి. అవి 24 బీజాక్షరాలకు ప్రతీకలు.

2. కోణార్క్ లోని సూర్య దేవాలయ సముదాయం ఒక పెద్ద రథం మీద వున్నట్టు నిర్మించబడి వున్నది. ఆ రథానికి గాయత్రీ మంత్రానికి ప్రతీకగా 24 చక్రాలు వున్నాయి. వాటిని ఆంగ్లేయులు 24 గంటలని చెప్పారు. మనవాళ్ళు దానినే పట్టుకుని వేల్లాడుతున్నారు.

3. పురాణ కథనం ప్రకారం 24గురు ఋషులు వారి మంత్రశక్తిని ఈ 24 బీజాక్షరాలలో నిక్షిప్తం చేసారు. అశోకుని ధర్మచక్రం లో వున్న 24 చువ్వలు వాటికి ప్రతీకలు. దాన్నే మనం సమయచక్రం అని కూడా అంటున్నాము.

4. జైన సిద్ధాంతంలో 24 తీర్థంకరులు-ఇది అవైదిక మతమైనా వాటికి మూలం మన వేదమే.

5. 24 కేశవ నామాలులి

6. 24 తత్వాలు : ఐదు జ్ఞానేన్ద్రియాలు, 5 కర్మేంద్రియాలు, పంచ తన్మాత్రలు, 5 మహాద్భూతాలు, బుద్ధి, ప్రకృతి, అహంకారం, మనస్సు.

7. ఛందస్సులలో ఒకానొక గొప్ప ఛందస్సు గాయత్రి పేరు మీద వున్నది. భగవద్గీతలో శ్రీ కృష్ణుడు ఇలా చెబుతాడు : "బృహత్సామ తథా సామ్నాం గాయత్రీ చందసామాహం"

8. రామాయణం లో 24 సహస్ర శ్లోకాలు.

9. రామాయణం గాయత్రి మంత్రాన్నే ప్రతిపాదిస్తోంది. కావాలంటే మీరే ఒకసారి తరచి చూడండి. 1, 1001, 2001, 3001, 4001, 23001 శ్లోకాలను గనుక మీరు చూస్తె మీకు గాయత్రి మంత్రమే కనబడుతుంది. దీన్ని గాయత్రి రామాయణం అని కూడా అంటారు.

10. ఒక వీణలో 24 చిర్రలు వుంటాయి. సంగీత శాస్త్రం తెలిసినవాళ్ళు దీన్నే గాయత్రి ఉపాసన అని అంటారు.

11. మన వెన్నుబాములో 24 ప్రుదులాస్తులు వుంటాయి. వాటికి అధి దేవతలే గాయత్రి మంత్రాక్షరాలు.

"న గాయత్రీ త్రాహ్యా పరం మంత్రం .. నమాతా: పర దైవతం" అన్నారు పెద్దలు.

24 బీజాక్షరాలతో కూడిన గాయత్రీ మాతను ఒక్కసారి జపిస్తే చాలు, సర్వ పాపాలు హరిస్తాయంటారు. సకల దోషాలు తొలగి పోతాయంటారు. సకల దేవతా స్వరూపం గాయత్రీ. రామాయణ సారం గాయత్రీ . కోర్కెలు తీర్చే మంత్ర రాజం గాయత్రీ. విశ్వశాంతికి పరిష్కారం గాయత్రీ .. సకల కోర్కెలు ఈడేర్చే మహా మంత్రం గాయత్రీ .. 24 బీజాక్షర సంపుటి గాయత్రీ..

గాయత్రీ మంత్రం అత్యంత శక్తివంతమైన, మహిమాన్వితమైనది, సద్బుద్ధిని ఇస్తుంది. బుద్ధి మనకు సంపదలను ప్రసాదిస్తుంది. ఆపదలను దూరం చేస్తుంది. గొప్ప పేరు ప్రతిష్టలను ఇస్తుంది. మనలోని చెడు శక్తులను పోగొట్టి తేజస్సును ఇస్తుంది. సంస్కారాన్ని ఇస్తుంది దాని ద్వారా ఉన్నతమైన ఆలోచనలతో ఇతరులను తరింపజేస్తుంది. గాయత్రీ కామధేనువు. ఎవరైతే గాయత్రీదేవి మంత్రాన్ని శ్రద్ధగా జపం చేస్తూ ఉంటారో ఆ సాధకునికి కామధేనువు తన వద్ద ఉన్నట్లే..

అలాంటి గాయత్రి మాతను స్మరణం చేసుకోవడం అంటే నిజంగా పూర్వ జన్మ సుకృతమే అని చెప్పాలి.

# వినతి పత్రాలపై ఎండార్స్ మెంటు సక్రమంగా వేయండి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులకు ఎండార్స్మెంటు సక్రమంగా వేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. ఐటిడి ఏ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన స్పందనలో ఐటిడి ఏ పి ఓ రోణంకి పాల క్రిష్ణ, సబ్ కలెక్టర్ వి. అభిషేక్, డి ఆర్ ఓ బి. దయానిధిలతో కలసి 32 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు నుద్దేశించి మాట్లాడుతూ అటవీ హక్కు పత్రాలు, రహదారులు, తాగునీటి పథకాలు, భూ సమస్యలు, రేషన్ కార్డులు, పింఛన్ల కోసం ఎక్కవగా వినతులు వస్తున్నాయని వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. హుకుంపేట మండలం రాష్ట్ర పంచాయతీ ఈదుల గరువు గ్రామస్తులు మినీ బ్రిడ్జి మంజూరు చేయాలని కోరారు. అరకువ్యాలీ మండలం బొండాం గ్రామ పంచాయతీ సర్పంచ్ దురియా భాస్కరరావు, గ్రామస్తులు పంచాయతీకి 70 విద్యుత్తు స్థంబాలు మంజూరు చేయాలని కోరారు. కొయ్యూరు మండలం మర్రివాడ పంచాయతీ దొడ్డవరం గ్రామానికి చెందిన కాంట్రాక్టరు కనిగిరి రాజు బూదరాళ్ల గ్రామంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం నిర్మించానని బిల్లులు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. జి.మాడుగుల మండలం సొలభం పంచాయతీ మల్లిపాడు వ్రాస్తురాలు కా సోములమ్మ వితంతు పింఛను, వంజరి పంచాయతీ చింతలపాడు గ్రామానికి చెందిన కె.సింహాచలం వృద్ధాప్య పింఛను మంజూరు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండల రావు, ఈ ఈ లు డి వి ఆర్ ఎం రాజు, కె.వేణుగోపాల్, పంచాయతీ రాజ్ ఎ ఐయు ఇఇ కె. లావణ్య కుమార్, రహదారులు భవనాల శాఖ ఇ ఇ బాల సుందర బాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బి. సుజాత, అదనపు జిల్లా వైద్యాధికారి డా. లీలా ప్రసాద్, డి.ఎల్ పి ఓ పి ఎస్.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వరహానదిలో ఆదివాసీల జలదీక్ష

## లింగాపురం గ్రామం. మా గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మున్సిపల్ పరిధిలో 20వ వార్డు లింగాపురం ఆదివాసీ గిరిజనులు 500 మంది జీవనం సాగిస్తున్నారు. లింగాపురం గ్రామాని నుండి బలిఘట్టం మీదుగా నర్సీపట్నం వెళ్లాలంటే ఒక కిలోమీటర్ దూరం రోడ్డు లేకపోవడంతో వరహానది దాటుకుంటూ నర్సీపట్నం చేరుకోవాలి. భారీ వర్షాల కారణంగా మా గ్రామానికి 108 బండి రావడం కూడా అవకాశం లేదు.. 2016 సంవత్సరంలో R.D.F నిధుల నుండి మూడు కోట్ల రూపాయలతో వరహానది పై బ్రిడ్జి నిర్మాణం చేశారు. బలిఘట్టం నుండి లింగాపురం వరకు బిటి రోడ్డు వేశారు. కిలోమీటర్ ఉన్నారా బ్రిడ్జి వద్ద కొంతమంది రైతులు తన పొలాల నుండి రోడ్డు వేయడానికి వీల్లేదని అడ్డుకోవడంతో రోడ్డు పనులు నిలిచిపోయాయి. అప్పటినుండి ఇప్పటివరకు వరాహ నదిపై ప్రయాణం చేయవలసి వస్తుంది. ఇప్పటికైనా రోడ్డు సమస్య సమస్య పరిష్కారం చేసి న్యాయం చేయాలి. నర్సీపట్నం మున్సిపల్ పరిధిలో అభివృద్ధి జరుగుతుందని భావించాం. గతంలో గ్రామపంచాయతీ పరిధిలో ఏ విధంగా అభివృద్ధి చెందిందో. మా ఆదివాసి గ్రామ ఇప్పుడు పరిస్థితి కూడా అదే విధంగా ఉంది. కలపడం వల్ల మారుమూల గ్రామాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతాయి అని చెప్పి పాలకులు నేడు మా ఆదివాసీ గిరిజన గ్రామాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. గత ఉమ్మడి జిల్లా కలెక్టర్ 11-10-2021 నర్సీపట్నంలో ప్రత్యేక స్పందన నిర్వహించినప్పుడు మా గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని. వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అప్పుడు మున్సిపల్ కమిషనర్ గారు నర్సీపట్నం మున్సిపల్ నిధులు రాలేదని ప్రభుత్వం నుంచి నిధులు వచ్చిన వెంటనే 21 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేస్తామని. ఎండార్స్మెంట్ ద్వారా తెలియజేశారు. గత సంవత్సరంలో మున్సిపల్ 3 కోట్ల రూపాయలు 14 ఫైనాన్స్ నిధులు విడుదల అయినవి. ఈ నిధులు పెద్ద చెరువుల వద్ద పార్క్ అభివృద్ధి కోసం కేటాయించామని అధికారులు చెబుతున్నారు.నేడు మా గ్రామం నుండి గర్భిణీలు బాలింతలు. వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వరహానది పొంగి పొరలు దాంతో మా జీవనానికి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాము ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు మా గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని అధికారులు వేడుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం 5వ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా అధ్యక్షులు కె గోవింద్ రావు నర్సీపట్నం 20వ వార్డు కౌన్సిలర్ మూల పర్తి రామరాజు. గ్రామాల్లో యువకులు అప్పిల రాజేషు మరువాడ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని వికేంద్రీకరణతోనే మూడు ప్రాంతాల అభివృద్ధి



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** రాజధాని వికేంద్రీకరణ తోనే మూడు ప్రాంతాలు ఏకకాలంలో అభివృద్ధి చెందుతాయని జెడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. అనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు అధికారం చేపట్టిన ప్రతి ప్రభుత్వం హైదరాబాద్ అభివృద్ధి తప్ప ఇతర ప్రాంతాలను అభివృద్ధి లేదన్నారు. నేడు రాష్ట్రం విడిపోయి హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రానికి కేటాయించబడడంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, ఒక్క అమరావతి రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంతో పాటు విశాఖపట్నం, కర్నూలు ప్రాంతాలు కూడా అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కంకణం కట్టుకున్నారన్నారు. అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ నాయకులు అమరావతి ప్రాంత రైతులను రెచ్చగొట్టి పాదయాత్రలు చేయిస్తున్నారని, అంతేకాకుండా ఆ ప్రాంత ప్రజలను వైకాపాకు గిట్టనివారిగా తయారు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతి రైతుల్లారా...? పాదయాత్రల పేరు చెప్పి ప్రాంతాల అభివృద్ధిని అడ్డుకోవడం సమంజసంగా లేదని, వీలైనంత త్వరగా మీ పాదయాత్రను నిలిపివేసి వైకాపా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయానికి అనుగుణంగా ఆలోచించి అభివృద్ధిని స్వాగతించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మిల్లర్లకు సంబంధం లేకుండా ధాన్యం సేకరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మిల్లర్లకు సంబంధం లేకుండా ధాన్యం సేకరణకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వెంకట నాగేశ్వరరావు వెల్లడించారు. కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల డిఎస్ఓ, డిఎంలు, లీగల్ మెట్రాలజి అధికారులతో ధాన్యం సేకరణ, విజిలెన్స్ అండ్ మోనిటరింగ్, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించినట్లు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు నష్టం కలుగ రాదని, ఏ ఒక్క రైతు నష్టపోకూడదని చెప్పినట్లు తెలిపారు. రాష్ట్రంలో అవసరమైన వే బ్రిడ్జి లు ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. ధాన్యం సేకరణకు ఒక అధికారిని రైస్ మిల్లు వద్ద ఉంటారని చెప్పారు. రైతుకు గిట్టుబాటు ధరలు రావాలని చెప్పారు. ధాన్యం సేకరణ పై అధికారులకు పలు సూచనలు జారీ చేసినట్లు వివరించారు. ముఖ్య మంత్రి ఆలోచనలకు అనుగుణంగా ధాన్యాన్ని సేకరించడం జరుగుతుందన్నారు. శత శాతం రేషన్ పంపిణీ జరగాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఇంటింటికి తప్పని సరిగా వాహనాలు వెళ్లాలన్నారు. తిరుపతి, గుంటూరు, విశాఖపట్నంల్లో పెట్రోల్ బంకులు తనిఖీ చేసి 29 కేసులు, షాపింగ్ మాల్స్ తనిఖీ చేసి 309 కేసులు, ఎరువులు షాపులు తనిఖీ చేసి 89 కేసులు నమోదు చేసినట్లు వివరించారు. బంగారం షాపులు తనిఖీలు చేయనున్నట్లు చెప్పారు. సిఎం యాప్ డౌన్ లోడ్ చేసుకుంటే అందులో రేషన్ ధరలు ఉంటాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే నిత్యావసర వస్తువుల ధరలు తక్కువగా ఉంటున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో వినియోగదారులు నష్ట పోకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అన్ని మాల్స్ పైనా, థియేటర్ల వద్ద షాపులు పైనా ఏ క్షణంలోనైనా దాడి చేసి వారిపై కేసులు నమోదు చేయనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ హెచ్. అరుణ్ కుమార్, పౌర సరఫరాల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీరపాండ్యన్, జిల్లా జాయింట్ కలెక్టర్ కెయస్ విశ్వనాథన్, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు చక్రాల కుర్చీలు పంపిణీ



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఇండియన్ రెడ్ క్రాస్ సౌజన్యంతో ముగ్గురు వికలాంగులకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఏ పి ఓ రోణంకి గోపాల క్రిష్ణ చేతుల మీదగా ఐటిడి ఏ సమావేశ మందిరంలో శుక్రవారం చక్రాల కుర్చీలను పంపిణీ చేసారు. ఈసంర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో శాశ్వత సభ్యులుగా చేరాలని సూచించారు. ప్రతీ ఒక్కరు రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలకు రక్షణగా నిలవాలని అన్నారు. పాడేరు మండలం వంజంగి పంచాయతీ లగినపల్లి గ్రామానికి చెందిన జిన్ని రామయ్య (50), పార్వతీపురం గ్రామస్తుడు కోడా దొంబన్న, పాత పాడేరు కు చెందిన అప్పిలి భూలోకు చక్రాల కుర్చీలను పంపిణీ చేసారు.

ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ సానాయి గంగరాజు, సెక్రటరీ ఈశ్వరరావు, ట్రెజరర్ టి. అప్పారావు, కో ఆర్డినేటర్ కోటేశ్వరరావు, సభ్యులు సూర్యారావు, జి. సుబ్రమణ్యం, జయ తదితరులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు బియ్యం కిరాణా పంపిణీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వాసవి సేవా ట్రస్ట్ 1973 10వ తరగతి బ్యాచ్ మేట్స్ సంయుక్తము గా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన సేవా కార్యక్రమము ప్రారంభించి 100 రోజులు పూర్తి ఐన సందర్భముగా పలు ఆశ్రమములకు బియ్యము కిరాణ అనాధ బాలలకు బట్టలు నిత్యావసర సరుకులును పంపిణీ చేశారు. ఈ మేరకు వాసవి స్వయం సేవా ట్రస్ట్ చైర్మన్ బత్తుల శేష గణపతి రావు ,సభ్యులు కడిమిశెట్టి సతీష్ డి.వి.సత్యనారాయణ , కొత్తూరు సీతారామ మూర్తి తెలిపారు.

ఈ నిత్యాన్నదాన కార్యక్రమమును నిర్విఘ్నముగా ప్రతి నిత్యము సుమారుగా 50 మందికి ఆహారాన్ని ఇంటర్నేషనల్ వాసవి ఫెడరేషన్ వారు అనకాపల్లి లో ఏర్పాటు చేసిన రెండు కమ్యూనిటీ ఫ్రిజ్జులలో ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు.

ఈ నిత్యాన్నదాన సేవా కార్యక్రమమును పలు దాతల సహకారంతో ఈ కార్యక్రమం కొనసాగుతుందని సతీష్ వివరించారు

# జివిఎంసి ఉద్యోగులకు ఉచిత వైద్య పరీక్షలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని ఉద్యోగులకు కమిషనర్ పి రాజాబాబు ఆదేశాల మేరకు శుక్రవారం మెడికవర్ ఆసుపత్రి వారు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. జివిఎంసి కమిషనర్ సూచన మేరకు అదనపు కమిషనర్లు ఎ వి రమణి, ఎస్ ఎస్ వర్మ, ప్రధాన కార్యాలయంలోని ఉద్యోగులకు దగ్గరుండి వైద్య పరీక్షలు నిర్వహణ ఏర్పాట్లు చేసారు. ఈ వైద్య శిభిరంలో దాదాపు 200 మంది ఉద్యోగులుకి బి.పి., షుగర్, ఇసిజి లాంటి పరీక్షలు నిర్వహించారని అధికారులు తెలిపారు. ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించినందుకు జివిఎంసి కమిషనర్ కు, మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యానికి ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి శిబిరాలు ప్రధాన కార్యాలయంతో పాటూ అన్ని జోనల్ కార్యాలయాలలో ప్రతి నెలా ఏర్పాటు చేయాలని వారు అధికారులకు కోరారు.

# జిల్లా క్రీడా అధికారిగా సూర్యారావు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా క్రీడాధికారిగా నగిరెడ్డి సూర్యారావు నియమితులయ్యారు. శుక్రవారం ఆయన అనకాపల్లి జిల్లా క్రీడా అధికారిగా ఎం అచ్యుత్ కుమార్ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో క్రీడా శిక్షకులు వైకుంఠ రావు, రాంబాబు , రమేష్ , విశ్రాంతవ్యాయామ ఉపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కేఎన్వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు సూర్యారావు నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. సూర్యారావు అనకాపల్లి జిల్లా కు సుపరిచితుల అయినందున ఈ ప్రాంత క్రీడాకారులు, సంఘాలు ఆయన నియామకం పట్ల అభినందనలు తెలుపుతున్నారు

# ఈ టిప్స్ ఫాలో అయితే.. ఎన్ని స్వీట్స్ తిన్నా పళ్లు హెల్తీగా ఉంటాయ్..!



పండగల సీజన్ ఆన్‌లో ఉంది. మొన్నే దసరా సంబరాలు ముగిసాయి. దీపావళి సెలిబ్రేషన్స్ కొన్ని రోజుల్లో స్టార్ట్ అవ్వనున్నాయి. పండగంటే.. ముందు గుర్తొచ్చేది రకరకాల మిఠాయిలు. స్వీట్స్ లేకుండా పండగను ఊహించుకోలేం. కానీ, చాలా మంది పంటి సమస్యల కారణంగా స్వీట్లు తినడానికి ఇష్టపడరు. ఎంతో కష్టం మీద వాటికి దూరంగా ఉంటారు. స్వీట్స్ ఎక్కువగా తింటే.. దంత సమస్యలు వస్తాయన్నది నిజమే. చిన్న ముక్క గులాబ్ జామ్ తిన్నా, ఒక్క స్పూన్ ఐస్ క్రీన్ తిన్నా కూడా పళ్ల ఆరోగ్యంపై ఎఫెక్ట్ చూపుతాయి. మనం ఏదైనా తీపి పదార్థాలు తీసుకుంటే.. మన దంతాలపై చక్కెర, స్టార్చ్ పలుచని పొరలా ఏర్పడతాయి. వెంటనే బ్యాక్టీరియా ఈ ఫలకాన్ని తినడం ప్రారంభిస్తుంది. దీని కారణంగా మన నోటిలో యాసిడ్ ఫామ్ అవుతుంది. ఆ తర్వాత మన పంటిపై ఉన్న ఎనామెల్ కోటింగ్ పాడై, దంత సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

మంచి టూత్ బ్రష్ సెలెక్ట్ చేసుకోండి..

మీ టూత్ బ్రష్‌ను సెలెక్ట్ చేసుకునేప్పుడు, రెండు విషయాలు గుర్తుపెట్టుకోండి. ట్రిపుల్-యాక్షన్ బ్రిస్టల్స్, డైమండ్ షేప్ హెడ్స్. ఈ టూత్ బ్రష్‌లు మురికిగా ఉన్న ఏరియాను పూర్తిగా క్లీన్ చేయడానికి స్పెషల్‌గా తయారు చేశారు. మీరు ఎలక్ట్రిక్ టూత్ బ్రష్‌ని కూడా వాడొచ్చు, ఇవి మీ పళ్లను శుభ్రం చేయడానికి ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. రోజూ రాత్రి పడుకోబోయే ముందు, ఉదయం లేచిన వెంటనే. పళ్లను శుభ్రం చేసుకోవాలి.

**ఫ్లాసింగ్ తప్పనిసరి..** వారంలో ఒకట్రెండుసార్లు కచ్చితంగా ఫ్లాసింగ్ చేసుకోవాలి. మీకు కుదిరితే, రోజుకోసారి ఫ్లాసింగ్ చేసుకున్న మంచిది. దీనివల్ల దంతాల మధ్య ఇరుక్కుపోయిన వ్యర్థాలు, దంతాలపై ఉన్న చక్కెర పొర, మురికి తొలగిపోయి, పళ్లు ఎక్కువ కాలంపాటు శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ఇలా పళ్ల సందుల్లో కూడా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవడం వల్ల నోటి ఆరోగ్యం, చిగుళ్ల ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు. ఇక ఈ ఫ్లాసింగ్ పద్ధతి కోసం ప్రత్యేకంగా ఫ్లాస్ టూత్‌పిక్స్ ప్రస్తుతం మార్కెట్లో దొరుకుతున్నాయి.

**పుక్కిలించండి..** మార్కెట్‌లో రకరకాల మౌత్‌వాష్‌లు అందుబాటులో ఉన్నాయి. మీరు స్వీట్స్ తిన్న తర్వాత ఫ్లొరైడ్ మౌత్ వాష్ ఉపయోగించి నోరు పుక్కిలించండి. మీకు మౌత్ వాష్ లేకపోతే, ఇంట్లోనే సహజసిద్ధంగా తయారుచేసుకోవచ్చు. గ్లాసు గోరువెచ్చటి నీటిలో పావు చెంచా ఉప్పు, చిటికెడు వంటసోడా వేసుకుని ఆ నీటితో పుక్కిలించాలి. ఇలా తరచూ చేస్తూ ఉంటే నోట్లోని హానికారక సూక్ష్మజీవులు చనిపోయి, దంతాలు, చిగుళ్ల ఆరోగ్యంగా ఉంటాయి.

**షుగర్ ఫ్రీ గమ్స్ నమలండి..** షుగర్ ఫ్రీ గమ్స్ నమిలితే.. నోటిలో లాలాజలం ఉత్పత్తి పెరుగుతుంది. దీని వల్ల, దంతాలపై చక్కెర లేయర్ తొలగుతుంది. మీరు పండుగ సీజన్‌లో షుగర్ ఫ్రీ గమ్స్ నమిలితే.. మీ పళ్ల ఆరోగ్యానికి మంచిది.

**ఈ స్వీట్స్ తినొద్దు..** స్వీట్స్ ఎక్కువ సేపు తింటే.. మన దంతాలకు మంచిది కాదు. కఠినమైన మిఠాయిలు, జిగట స్వీట్స్ తింటే.. నోటిలో ఎక్కువసేపు ఉంటాయి. ఇలాంటి స్వీట్స్‌కు దూరంగా ఉండండి.

# ఉదయాన్నే టీ, కాఫీ తాగే ముందు నీరు తాగాలి



ఉదయాన్నే టీ.. తీసుకోవడం మీ జీవక్రియకి అంతరాయం కలుగుతుంది. దీంతో అజీర్ణం, గుండెల్లో మంట కలుగుతుంది. అదే విధంగా కెఫీన్ మూత్ర విసర్జన స్వభావం కలిగి ఉంటుంది. కాబట్టి ఉదయాన్నే వీటిని తాగే ముందుగా ఓ గ్లాసు నీరు తాగడం మంచిది. అప్పుడు వీటికి వెళ్ళొచ్చు.

ఉదయాన్నే నీరు త్రాగడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. టీ, కాఫీ పీహెచ్ విలువలు వరుసగా 4, 5 గా ఉంటాయి. దీని కారణంగా అవి అమ్లత్వాన్ని కలిగిస్తాయి. కానీ, ఈ పానీయాలు తాగే ముందు గది ఉష్ణోగ్రత అంటే రూమ్ టెంపరేచర్‌లో ఉన్న ఓ గ్లాసు నీటిని తీసుకోవడం వల్ల యాసిడ్ ఉత్పత్తిని నియంత్రిస్తుందని అంటున్నారు. అలా కాకుండా ఉదయాన్నే మీరు టీ, కాఫీ తాగితే అనేక సమస్యలు వస్తాయి.

రాత్రి పూట మనం నిద్రపోవడం వల్ల నీరు తీసుకోం. కాబట్టి శరీరం డీ హైడ్రేట్ అవుతుంది. ఈ సమస్యని దూరం చేసేందుకే ఉదయాన్నే నీరు తాగడం చాలా ముఖ్యం. దీని వల్ల బాడీలో అనేక సమస్యలు వస్తాయి. తీసుకున్న ఆహారం జీర్ణం కాకపోవడం, మెదడు సరిగ్గా పనిచేయకపోవడం, చర్మం పొడి బారడం, మలబద్ధకం ఇలాంటివెన్నో సమస్యలు వస్తాయి. కిడ్నీల పనితీరు కూడా నెమ్మదిస్తుంది. అలా కాకుండా మనం సరిపడా నీరు తీసుకోవడం వల్ల ఈ సమస్యలన్నీ దూరమవుతాయి.

ఆరోగ్యం కోసం మాత్రమే కాదు అందం విషయంలోనూ నీరు కీ రోల్ పోషిస్తుంది. ఎక్కువగా నీరు తాగడం వల్ల చర్మం హైడ్రేటెడ్‌గా ఉండి చాలా వరకూ సమస్యలు దూరమవుతాయి. మొటిమలు దరి చేరవు. వీటితో పాటు జుట్టు కూడా పెరుగుతుంది. ఎందుకంటే స్కాల్ఫ్ నీరు లేకపోతే డ్రైగా మారి చుండ్రు ఏర్పడి జుట్టు నిర్జీవంగా మారుతుంది. అదే నీరు తీసుకోవడం వల్ల ఈ సమస్యలన్నీ దూరమవుతాయి.

కాబట్టి కచ్చితంగా ప్రతి ఒక్కరూ సరిపడా నీరు తీసుకోవాలి. ఇక టీ, కాఫీ తాగే ముందు అందులోని గుణాలు కడుపులో సమస్య సృష్టించకుండా ముందుగానే నీరు తీసుకుంటే చాలా వరకూ జీర్ణ సమస్యలు, మలబద్ధకం వంటివి దూరమవుతాయి. అందుకనే ఉదయాన్నే లేవగానే చాలా మంది నీరు తాగాలని చెబుతుంటారు.

ఉదయాన్నే తీసుకున్న నీరు శరీరాన్ని రీహైడ్రేట్ చేయడం ద్వారా గుండెల్లో మంట, అసిడిటీ, తలనొప్పి అవకాశాలు దూరమవుతాయి. అదే విధంగా గట్ హెల్త్ కూడా బాగుంటుంది. మలబద్ధకంతో బాధపడేవారికి ఇది చాలా మేలు చేస్తుందని చెబుతున్నారు.

# ఇవి రోజూ తింటే.. లివర్‌లోని చెత్త బయటకు వస్తుంది..!



లివర్ మన శరీరంలో అత్యంత ముఖ్యమైన భాగం. లివర్ మన శరీరంలోని వ్యర్థాలను తొలగిస్తుంది. జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. తిన్న ఆహారం జీర్ణం అవ్వాలన్నా, శరీరానికి శక్తి సరిగ్గా అందాలన్నా, విష పదార్థాలు బయటికి వెళ్లాలన్నా లివర్ సరిగ్గా పని చేయాలి. ముఖ్యంగా శరీరంలో ఏర్పడే ఇన్ఫెక్షన్లు, కొవ్వులు, రక్తంలోని చక్కెర స్థాయిలను కూడా లివర్ నియంత్రిస్తుంది. ఇది దాదాపు 500 రకాలకు పైగా క్రియలను నిర్వర్తిస్తుంది. మన శరీరం నుంచి వ్యర్థాలను తొలగించే లివర్‌ను డీటాక్స్ చేయడం చాలా ముఖ్యం. లివర్ డీటాక్స్ ద్వారా లివర్, శరీరం నుంచి విష పదార్థాలు తొలగుతాయి. లివర్‌ను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తే.. అనేక ఆరోగ్య సమస్యలు దూరం అవుతాయి.

మనం ఆరోగ్యంగా ఉండటానికి, లివర్‌ను హెల్తీగా ఉంచుకోవడం చాలా ముఖ్యమని ప్రముఖ పోషకాహార నిపుణురాలు నితికా తన్వర్ అన్నారు. కొన్ని ఆహార పదార్థాలతో లివర్‌ను క్లీన్ చేయవచ్చు. లివర్ ఆరోగ్యంగా ఉండాలంటే జంక్ ఫుడ్స్, ప్రాసెస్డ్ ఫుడ్ సోడా, ఆల్కహాల్, ఇతర కార్బోనేటేడ్ పానీయాలకు దూరంగా ఉండాలి. లేదంటే తీవ్రమైన కాలేయ సమస్యలు, ఊబకాయం, ఫ్యాటీ లివర్ లాంటి సమస్యలు వస్తాయి. వీటిని నిర్లక్ష్యం చేస్తే సిర్రోసిస్‌కు దారి తీస్తుంది. లివర్ ఆరోగ్యానికి ఆహారం, పానీయాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

**ఆకు కూరలు..** ఆకు కూరల్లో క్లోరోఫిల్ ఉంటుంది, దీనికి క్లెన్సింగ్ గుణాలు ఉన్నాయని పోషకాహార నిపుణురాలు నితికా తన్వర్ అన్నారు. క్లోరోఫిల్ రక్తప్రవాహం నుంచి విష పదార్థాలను గ్రహిస్తుందని అన్నారు. ఆకు కూరలు కడుపులో లైట్‌గా ఉంటాయి. ఇవి జీర్ణం కావడానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. మీ డైట్‌లో తరచుగా పాలకూర, కాలే, కొత్తిమీరు తీసుకుంటే.. లివర్ డీటాక్స్ అవుతుంది.

**సిట్రస్ పండ్లు..** సిట్రస్ పండ్లలో విటమిన్ సీ పుష్కలంగా ఉంటుంది. ఇది డీటాక్సిఫికేషన్‌కు సహాయపడుతుంది. ద్రాక్ష, ఆరెంజ్, నిమ్మకాయలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఇన్ఫ్లమేషన్‌ను తగ్గించి, లివర్‌ను రక్షిస్తాయి. బ్లూబెర్రీస్, క్రాన్‌బెర్రీస్‌లో ఉండే.. ఆంథోసైనిన్‌లు యాంటీఆక్సిడెంట్స్‌గా పనిచేస్తాయి.

**వెల్లుల్లి..** వెల్లుల్లిలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీరం నుంచి విషపదార్థాలను తొలగించడానికి సహాయపడతాయి. వెల్లుల్లిలో ఉండే సెలీనియం, లివర్‌ను డీటాక్స్ చేసే ఎంజైమ్‌లను యాక్టివ్ చేస్తుంది.

**క్రూసిఫెరస్ కూరగాయలు..** మన శరీరం శుభ్రంగా ఉండటానికి ఫైబర్ చాలా అవసరం. క్రూసిఫెరస్ కూరగాయలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరం నుంచి టాక్సిన్స్, క్యాన్సర్ కారకాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. మీ లివర్ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మీ డైట్‌లో క్యాబేజీ, బ్రోకలీ, కాలీఫ్లవర్, బ్రస్సెల్స్ స్ప్రౌట్స్ వంటి కూరగాయలను తీసుకోండి. వీటిలో ఉండే పోషకాలు లివర్‌ను క్లీన్ చేసే ఎంజైమ్స్‌ను ప్రేరేపిస్తాయి.

**ఆలివ్ ఆయిల్..** ఆలివ్ ఆయిల్ ఎంజైమ్‌ల యాంటీఆక్సిడెంట్ లక్షణాలను పెంచుతుందని అధ్యయనాలు వెల్లడించాయి. ఆలివ్ ఆయిల్ ఫ్యాటీ లివర్ సమస్య నుంచి రక్షణ కల్పిస్తుంది.

**పసుపు..** పసుపులో ఉండే కర్కుమిన్ లివర్ కణాలను రిపేర్ చేస్తుంది, టాక్సిన్‌లను తొలగిస్తుంది. కర్కుమిన్, లివర్ దెబ్బతినకుండా.. బైల్ ఉత్పత్తిని కూడా కాపాడుతుంది.

**నట్స్..** వాల్‌నట్‌లలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, గ్లూటాతియోన్ అధికంగా ఉంటాయి. ఇవి సహజంగా లివర్‌ను శుభ్రపరచడానికి, లివర్ ఎంజైమ్ స్థాయిలను మెరుగుపరచడంలో సహాయపడతాయి.

# చక్కెర తినడం మానేస్తే.. ఎన్ని లాభాలో తెలుసా..?



మన దేశ సంస్కృతిలో స్వీట్స్‌కు ప్రత్యేక స్థానం ఉంది. పుట్టిన రోజైనా, ఏదైనా ఫంక్షన్ అయినా, శుభకార్యం అయినా స్వీట్ లేకపోతే అసంపూర్తిగానే ఉంటుంది. మన ఆనందాన్ని స్వీట్స్‌తో సెలబ్రెట్ చేసుకుంటేనే మజా. కొందరికి, భోజనం తర్వాత స్వీట్ తినకపోతే.. కంప్లీట్ మీల్ ఫీలింగ్ రాదు. మరికొందరు స్వీట్స్ అంటే ప్రాణం ఇస్తారు. స్వీట్స్‌లో చక్కెర ఎక్కువ మొత్తంలో ఉంటుంది. కానీ, చక్కెర ఎక్కువగా తీసుకుంటే ఎన్నో ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. చక్కెరను స్వీట్ పాయిజన్ అని పిలుస్తారని నిపుణులు అంటున్నారు. చక్కెరలె క్యాలరీలు ఎక్కువగా ఉంటాయని, ఎటువంటి పోషకాలు ఉండవని పబ్మెడ్ వెల్లడించింది. చక్కెర ఎక్కువగా ఉండే.. ఆహార పదార్థాలు తీసుకుంటే శరీరానికి క్యాలరీలు ఎక్కువగా అందుతాయని, దీనివల్ల అధిక బరువ, డయాబెటిస్, హైపర్‌టెన్షన్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.

చక్కెరను స్వీట్ పాయిజన్ అని ప్రముఖ న్యూట్రిషనిస్ట్ లవ్‌నీత్ బాత్రా అన్నారు. కానీ, చాలా మంది ఈ విషయాన్ని పట్టించుకోకుండా.. అధిక మొత్తంలో చక్కెర తీసుకుంటారని అన్నారు. పండ్లు, కూరగాయలలో ఉండే సహజ చక్కెర ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపదని లవ్‌నీత్ అన్నారు. స్వీట్స్, బేకరీ ఫుడ్స్, సాఫ్ట్ డ్రింక్స్ సిఫార్సు చేసిన దానికంటే.. ఎక్కువ చక్కెర శాతం ఉంటుందని తెలిపారు. ఇవి ఎక్కువగా తింటే.. ఎన్నో ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని లవ్‌నీత్ బాత్రా హెచ్చరించారు. చక్కెర తీసుకోవడం మానేస్తే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాల కలుగుతాయని తెలిపారు.

**గట్ హెల్త్‌కు మంచిది..**

షుగర్ గట్‌లో ఇన్‌ఫ్లమేటరీ ప్రొఫైల్‌ను ప్రోత్సహిస్తుంది. ఇది మైక్రోబయోమ్‌ను దెబ్బతీస్తుంది. చక్కెర కారణంగా.. మంచి బ్యాక్టీరియా మరణించి, చెడు బ్యాక్టీరియా అధికం అవుతుంది. దీనివల్ల పేగుల ఆరోగ్యం దెబ్బతింటుంది. మీరు చక్కెరను తినడం మానేస్తే.. గట్ హెల్త్‌కు మంచిదని అన్నారు.

**ఎనర్జీ లెవల్స్ పెరుగుతాయి..**

షుగర్ ఎక్కువగా ఉండే.. ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలను వేగంగా పెంచుతాయి. మీరు స్వీట్స్ తింటే.. కొంతసమయం ఎనర్జిటిక్‌గా ఫీలవుతారు. కానీ, ఈ ఫీలింగ్ చాలా తక్కువ సమయం మాత్రమే ఉంటుంది. దాని ప్రభావం తగ్గిన తర్వాత అలసటగా అనిపిస్తుంది. మీరు ఎనర్జీ లెవల్స్ ఎప్పుడు పడిపోకుండా ఉండాలంటే.. చక్కెర పదార్థాలకు దూరంగా ఉండండి.

**ఇమ్యూనిటీ పెరుగుతుంది..**

మీ డైట్‌లో షుగర్ స్కిప్ చేస్తే.. ఇమ్యూనిటీ పెరుగుతుందని పోషకాహార నిపుణురాలు లవ్‌నీత్ బాత్రా అన్నారు. చక్కెర ఎక్కువగా తీసుకుంటే.. దీర్ఘకాలకి ఇన్ఫ్లమేషన్‌కు కారణం అవుతుంది. ఇన్ఫ్లమేషన్ కారణంగా రోగనిరోధక శక్తి తగ్గుతుంది. మీరు చక్కెర ఎక్కువగా తీసుకుంటుంటే.. ఏడాది పొడవునా, జలుబు, ఫ్లూతో బాధపడతారు.

**స్కిన్ గ్లో అవుతుంది..**

ప్రాసెస్డ్ ఫుడ్, చక్కెర ఎక్కువగా ఉండే ఆహారం తీసుకుంటే.. వృద్ధాప్య ఛాయలు త్వరగా మొదలవుతాయి. మీరు ఎక్కువ కాలం యంగ్ లుక్‌తో ఉండాలనుకుంటే.. చక్కెరకు దూరంగా ఉండటం మంచిది.

ఇన్ఫ్లమేషన్ సమస్య దూరం అవుతుంది..

అధిక చక్కెర సైటోకిన్‌లను పెంచుతుంది, ఇవి ఇన్ఫ్లమేటరీ మాలిక్యూల్స్. ఇన్ఫ్లమేషన్ కారణంగా అనేక వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉంది. దీనికి దూరంగా ఉండటానికి చక్కెర తీసుకోవడం మానేయండి.

లివర్ ఆరోగ్యంగా ఉంటుంది..

మన లివర్ డైటరీ కార్బోహైడ్రేట్‌లను కొవ్వుగా మారుస్తుంది. మనం చక్కెర ఎక్కువగా తింటే.. లివర్‌లో కొవ్వు అధికంగా పేరుకుపోతుంది. దీని కారణంగా నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ సమస్య వచ్చే ప్రమాదం ఉంది. దీని వల్ల ప్రాణానికే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. మన చక్కెర తినడం మానేస్తే.. లివర్ ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

# అన్నవాహికను స్ట్రాంగ్ చేయడానికి ఈ ప్రోబయోటిక్ ఆహారాలు చాలా ముఖ్యం



ఆరోగ్య సంరక్షణ అనేది మనం తినే ఆహార పదార్థాలపై ఆధారపడి ఉంటుంది. మంచి జీర్ణక్రియ మరియు ఆరోగ్యం కోసం మనం తినే ఆహారాలపై కొంత శ్రద్ధ వహించాలి. శరీరం యొక్క పనితీరుకు ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ చాలా అవసరం. మానసిక ఆరోగ్యంలో ఆహారాలు పోషించే పాత్ర ఆరోగ్య సంరక్షణ అంతే ముఖ్యమైనది.

ఈ అవయవాలు ఆరోగ్య సంరక్షణ పరంగా ఆహారాన్ని వివిధ పోషకాలుగా విచ్ఛిన్నం చేస్తాయి. మంచి జీర్ణక్రియకు ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా అవసరం. దీనికి సహాయపడే కొన్ని ఆహారాలు ఉన్నాయి.

పెరుగు ఇందులో పెరుగు ముందంజలో ఉంటుంది. ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా ప్రతి ఒక్కరూ తీసుకోదగినది పెరుగు. కాబట్టి పెరుగును ఉపయోగించడం ద్వారా మీ గట్ ఆరోగ్యం మరియు జీర్ణ సమస్యలలో సహాయపడుతుంది. ఇందులో ప్రొబయోటిక్స్ లాక్టిక్ యాసిడ్ మరియు ప్రోటీన్ బైఫిబోబాక్టీరియా పుష్కలంగా ఉన్నాయి. ఈ రకమైన బ్యాక్టీరియా పాలను పెరుగులోకి పులియబెట్టింది. అంతే కాదు, పెరుగు క్యాల్షియం మరియు ప్రొటీన్లకు మూలం. కాబట్టి ఇది మీ ఆరోగ్యానికి సహాయపడుతుంది. పెరుగు జీర్ణాశయ ఆరోగ్యానికి మంచిది కాబట్టి, మనం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి పెరుగును ఉపయోగించవచ్చు.

క్యాబేజీతో చేసిన ఆహారం ఇది మనకు బాగా తెలిసిన విషయం కాదు. ఎందుకంటే సౌర్‌క్రాట్ క్యాబేజీని పులియబెట్టడం ద్వారా తయారుచేసే ఆహారం. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది మరియు ప్రొబయోటిక్స్ పెరుగుదలకు సహాయపడుతుంది. ఈ ఆహారం నిస్సందేహంగా మెరుగైన జీర్ణక్రియ మరియు ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. తరచుగా, మొదట మీ గౌట్‌లోని బ్యాక్టీరియా ఎల్లప్పుడూ గౌట్ ఆరోగ్యాన్ని కాపాడుకోవలసిన అవసరం లేదు. ఈ ఆహారం గౌట్ ఆరోగ్యాన్ని కాపాడుతుంది మరియు లైనింగ్‌ను కాపాడుతుంది.

సోయాబీన్ ఆహారాలు సోయాబీన్స్‌తో తయారుచేసిన ఆహారాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. దీనిని మిసో అంటారు. ఇది ఒక సూప్. మీరు ఒక టేబుల్ స్పూన్ మిసో పేస్ట్‌ని కొంచెం నీటితో కలపడం ద్వారా మిసో సూప్ తయారు చేయవచ్చు. మిసో పేస్ట్ తెలుపు, పసుపు మరియు ఎరుపు వంటి వివిధ రంగులలో వస్తుంది. ఇది మీలో ప్రొబయోటిక్ ఉత్పత్తి మరియు ఆరోగ్యానికి సహాయపడుతుంది. ఇది తాపజనక ప్రేగు వ్యాధి మరియు ఇతర జీర్ణ వ్యవస్థ సమస్యల ప్రమాదాన్ని తొలగించడంలో కూడా సహాయపడుతుంది.

ఊరగాయలలో ప్రొబయోటిక్ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది మీ ఆరోగ్యానికి చాలా సహాయపడుతుంది. అయితే పచ్చిమిర్చి ఎక్కువగా తినడం మంచిది కాదన్నది నిజం. కానీ వెనిగర్ తో ఇటువంటి ఆహారాలు ప్రొబయోటిక్స్ యొక్క ప్రయోజనాలను పెంచుతాయి. కానీ ఆహారంలో పచ్చళ్లను చేర్చుకోవడం వల్ల తరచుగా ఆరోగ్యకరమైన గౌట్ బ్యాక్టీరియా ఫీడ్ అవుతుంది. ఇది మలబద్ధకం మరియు అతిసారం యొక్క మీ లక్షణాలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది కాకుండా, పులియబెట్టిన ఆహారాలకు దూరంగా ఉండటం చాలా అవసరం. ఆహారంలో పాలు మరియు ఇతర పులియబెట్టిన ఆహారాలను క్రమం తప్పకుండా చేర్చడం ఆరోగ్యకరమైన జీర్ణ వ్యవస్థ మరియు ప్రేగుల ఆరోగ్యానికి తోడ్పడుతుంది.

# ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో తినకూడదని 5 ఆహార పదార్థాలు ఇవే



మెరుగైన ఆరోగ్యం అనేది చాలా అవసరం. ఆరోగ్యంగా ఉండాలంటే తినే ఆహార పదార్థాలు, జీవనశైలి రెండూ బాగుండాలి. ఏ ఒక్కటి చెడినా అనారోగ్యం వెంటాడుతుంది. ముఖ్యంగా కొన్ని రకాల ఆహార పదార్థాల్ని ఉదయం వేళ తీసుకోకూడదు. లేకపోతే ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

ప్రతిరోజూ ఆరోగ్యం లేదా ఫిట్నెస్ అనేది ఉదయం తీసుకునే ఆహారంతోనే ప్రారంభమౌతుంది. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ బాగుంటే అన్నీ బాగుంటాయి. ముఖ్యంగా కొన్ని రకాల ఆహార పదార్థాల్ని ఉదయం వేళల్లో తీసుకోకూడదు. ఉదయం కడుపు ఖాళీగా ఉంటున్నందున..ఆ పరిస్థితుల్లో ఏది తిన్నా సరే నేరుగా కడుపు లోపలి భాగాలపై పడుతుంది. ఫలితంగా కడుపులో మంట, కడుపు నొప్పి, ఛాతీలో మంట, అజీర్ణం వంటి సమస్యలు ఎదురౌతాయి. ఉదయం వేళ ఏం తినకూడదో చూద్దాం..

ఉదయం వేళల్లో మసాలా లేదా ఫ్రైడ్ పదార్థాలు తినకూడదు. దీంతో కడుపులో మంట, అజీర్తి వంటి సమస్యలు తలెత్తుతాయి. అంతేకాకుండా కడుపు లేదా ఛాతీ బరువుగా అన్పించి ఇబ్బంది కలుగుతుంది. ఫైబర్ పదార్థాలు కడుపుకి మంచివే. కానీ ఎక్కువ మోతాదులో తీసుకుంటే మాత్రం నష్టం చేకూరుస్తాయి. ఫలితంగా కడుపులో నొప్పి, కడుపు పట్టేయడం వంటి సమస్యలు తలెత్తుతాయి. అందుకే పరిమిత మోతాదులోనే ఫైబర్ పదార్థాలు తీసుకోవాలి.

ప్రతిరోజూ ఉదయం లేవగానే కొంతమందికి కాఫీ లేదా టీ తాగుతుంటారు. కానీ దీనివల్ల శరీరానికి నష్టం కలుగుతుంది. ఛాతీలో మంట, డీహైడ్రేషన్ వంటి సమస్యలు ఎదురవుతాయి. ఉదయం పరగడుపున నీళ్లు తాగడం చాలా మంచిది. కానీ చల్లని నీల్లు అస్సలు తాగకూడదు. దీనివల్ల జీర్ణ సమస్యలు ఎదురై..ఏం తిన్నా సరే కడుపులో అజీర్ణం మొదలవుతుంది.

ఉదయం పరగడుపున ఆల్కహాల్ తీసుకోవడం పూర్తిగా ప్రమాదకరం. ఇది నేరుగా మీ లివర్‌పై ప్రభావం చూపిస్తుంది. మీ రక్తంలో ఆల్కహాల్ వేగంగా వ్యాపిస్తుంది. పైన సూచించినవన్నీ కేవలం సురక్షితంగా ఉండేందుకు మాత్రమే.

## ఏకలవ్యకు ఎంపికైన అభ్యర్థుల జాబితా విడుదల చేయాలి



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని నాలుగు ఏకలవ్య పాఠశాలల్లో ఉపాధ్యాయులు గా పనిచేయటానికి ఎంపికైన అభ్యర్థుల జాబితా విడుదల చేయాలని గిరిజన సంక్షేమ సంఘంప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్ తరుపున డిమాండ్ చేసారు.సెప్టెంబర్ 16,17 తేదీల్లో డెమో, ఇంటర్వ్యూ లు ముగిసిందని అయినా ఈరోజుకు ఎంపికైన అభ్యర్థుల జాబితా విడుదల చేయకపోవడం తో నియామకాలపై అనేక అనుమానాలు, సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే జూలై నుండి ఉపాధ్యాయులు లేక ఏకలవ్య పాఠశాలల్లో విద్యాబోధన కూడా లేని పరిస్థితి ఏర్పడింది. కనుక అదికారులు తక్షణమే ఎంపికైన అభ్యర్థుల జాబితా విడుదల చేయాలని, నియామకాలు చేపట్టాలని కోరుతున్నం.

## లలిత, సినీ సంగీత పాటల పోటీలు రద్దు

విజయనగరం: విజయనగరం ఉత్సవాల నేపథ్యంలో ఈ నెల 09, 10వ తేదీల్లో రెవెన్యూ కల్యాణ మండపం వేదికగా నిర్వహించదలచిన లలిత, సినీ సంగీత పాటల పోటీలను రద్దు చేసినట్లు కలెక్టర్ ఎ. సూర్యకుమారి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అనివార్య కారణాల వల్ల పోటీలను నిర్వహించలేకపోతున్నామని ఔత్సాహికులు సహకరించాలని ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

## బనేగా స్వాస్త్ ఇండియా సీజన్ 9 కి సహ యాంకర్ గా అమితాబ్ బచ్చన్, 12 గంటల లైవ్ టెలీథాన్

ముంబయి, (విశాఖ సమాచారమ్): భారతీయులు అందరికీ ఒకే సాధారణ లక్ష్యం కోసం సమగ్రమైన మంచి ఆరోగ్యాన్ని అందించే లక్ష్యంతో, భారతదేశంలో దీర్ఘకాలం కొనసాగుతున్న మరియు ఆరోగ్యం కోసం అత్యంత నమ్మకమైన సామాజిక చొరవ 9వ సంవత్సరంలో మళ్లీ వచ్చింది. ఆరోగ్యం మరియు పరిశుభ్రతలు గురించి ఈ కాంపైన్ ప్రజా చైతన్యాన్ని ప్రభావితం చేస్తుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ధృవీకరించారు.

పరిశుభ్రత మరియు ఆరోగ్యాలను ప్రోత్సహించడానికి 8 సంవత్సరాలు క్రితం మొదటిసారి బనేగా స్వచ్ఛ్ ఇండియాగా ఆరంభమైన ఇది కాంపైన్ బనేగా స్వాస్త్ ఇండియాగా పరివర్తనం చెందింది, పరిశుభ్రత మరియు ఆరోగ్యాలు పరస్పర సంబంధాన్ని కలిగి ఉన్నాయనే గాంధీ ప్రకటనను ముందుకు తీసుకువెళ్లింది. ఆరోగ్యవంతమైన భారతదేశం ఏ విధంగా సుసంపన్న భారతదేశంగా మారుతుంది మరియు మంచి ఆరోగ్యం కోసం ఏ ఒక్క భారతీయుడు ఏ విధంగా వెనకబడి ఉండకూడదు, మంచి ఆరోగ్య పద్ధతులు, పరిశుభ్రమైన వాతావరణం మరియు ఆరోగ్యాలు పై ఏటా ఇతివృత్తాలు తెలియచేస్తాయి.

సీజన్ 9 ఇతివృత్తం లక్ష్య సంపూర్ణ్ స్వాస్త్య కా (ఆరోగ్యం యొక్క సంపూర్ణ లక్ష్యం), ప్రతి భారతీయుని యొక్క నేపథ్యాలతో సంబంధం లేకుండా సమగ్రమైన మంచి ఆరోగ్యం పై దృష్టి కేంద్రీకరిస్తుంది. ప్రతి భారతీయునికి మంచి ఆరోగ్య సంరక్షణ అందుబాటులో ఉండటం మరియు ఆవిష్కరణ, సాంకేతికత, వైద్య సంరక్షణ అందుబాటులో ఉండటం మరియు కేంద్రీకరించబడిన స్వీయ-సంరక్షణలు ద్వారా 80 ఏళ్ల వయస్సు వరకు సగటు జీవిత కాలాన్ని మెరుగుపరచబడే విధంగా భవిష్యత్తును నిర్మించడానికి కృషి చేస్తోంది. వివిధ రాష్ట్రాలకు చెందిన మంత్రులు, డబ్ల్యూహెచ్ ఓ నుండి నిపుణులు, డాక్టర్స్, ఆవిష్కరణకర్తలు, కళాకారులు మరియు అత్యంతగా దాడులకు గురయ్యే ప్రజలకు సహాయం చేసే ఆరోగ్య సంరక్షణ కార్యకర్తలు 12 గంటల టెలీథాన్ కు హాజరయ్యారు మరియు అందరికీ సమగ్రమైన ఆరోగ్య లక్ష్యాన్ని మనం ఏ విధంగా సాధించగలమో దృష్టి కేంద్రీకరించి కొత్త సంవత్సరం కాంపైన్ కు పునాది ఏర్పరిచారు.

ఈ సంభాషణలు మోహిత్ చౌహాన్, కైలాష్ ఖేర్, పాలక్ ముక్కల్, మైకా సింగ్, విశాల్ మిశ్రా ఆస్థా గిల్, ధర్మేష్ ఎలోండే మరియు గణేష్ ఆచార్య వంటి గౌరవనీయులైన కళాకారులు ద్వారా లైవ్ పెర్ఫార్మెన్సెస్ తో వ్యాపించాయి.

అనారోగ్యాన్ని కేవలం నయం చేయడమే కాకుండా నివారించే అవసరాన్ని కార్యక్రమం ప్రధానాంశంగా చూపించింది. మంచి ఆరోగ్యం పై ప్రాధాన్యతకి ఇది ప్రాధాన్యతనిచ్చింది,

## దివాళీ షాపోత్సవ్ ను తన బీ2బీ సభ్యులకు ప్రకటించిన ఫ్లిప్‌కార్ట్ హెూల్ సేల్ "షాపింగ్ కా బడా ధమకా" అనే ట్యాగ్‌లైన్‌తో సేల్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారతదేశంలోని స్వదేశీ ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ డిజిటల్ బీ2బీ మార్కెట్‌ప్లేస్ ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ తన సభ్యుల కోసం అక్టోబర్ 6 నుంచి 24వ తేదీ వరకు దివాళీ షాపోత్సవ్ ను ప్రారంభించినట్లు ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ బిజినెస్ హెడ్ కోటేశ్వర్ ఎల్ ఎన్ తెలిపారు. 'షాపింగ్ కా బడా ధమాకా' అనే ట్యాగ్‌లైన్‌తో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సేల్ ఈవెంట్ మొత్తం 28 స్టోర్‌లలో ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుందన్నారు. ఈ షాపింగ్ లో ఆఫర్‌లను అందించడంతో పాటు ప్రత్యేకమైన ప్రైజ్ స్కీమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. క్విజ్ పోటీ లావాదేవీల సంఖ్య ఆధారంగా వాహనం, ఐఫోన్, బంగారు నాణేలు, కూపన్‌లతో సహా వంద మంది సభ్యులు ఉత్తేజకరమైన బహుమతులను గెలుచుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇటీవల ముగిసిన 'ది బిగ్ బిలియన్ డేస్' %దీ2దీ% సభ్యులతో భారీ విజయాన్ని సాధించిందన్నారు. ఈ వేడుకను మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు, %ఐఖఖుశ్రీఅ రాష్ట్రశీజూశ్రీయిఖజ% కిరానా సభ్యులకు పండుగ సీజన్‌లో వినియోగదారులకు సేవలను అందించడం ద్వారా మరింత పొదుపు చేయడానికి వారి లాభాలను పెంచుకోవడానికి మరొక అవకాశాన్ని ఇస్తుందన్నారు.

# మున్సిపాలిటీ కార్మికుల సమస్య పరిష్కారం చేయాలి



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): మున్సిపాలిటీ కార్మికుల సమస్యలపై పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం మున్సిపాలిటీ కమిషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది పార్వతీపురం మున్సిపాలిటీ కమిషనర్ కి వినతిపత్రం ఇచ్చిన అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు గొర్లె వెంకటరమణ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి వేణు మాట్లాడుతూ పార్వతీపురం మున్సిపాలిటీ పరిధిలో కాంట్రాక్ట్ కార్మికులు గాపనిచేస్తున్నా మా సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ కమిషనర్ కి గతంలో అనేక సార్లు వినతపత్రం ఇచ్చినప్పుడు కూడా సమస్యలు పరిష్కరించే పరిస్థితి అధికారులకు లేదని ఈ ఇలాంటి సందర్భంలో మేము రాత్రీ పగలూ కష్టపడి పని చేసినప్పుడు కూడా మాకు తగిన ఫలితం లేదని ఈ వర్షాకాలంలో రాత్రనక పగలనక నిద్ర నిప్పు లేకున్నా తడి చెత్త పొడి చెత్త సేకరించే ఇంటికి వెళ్లే పరిస్థితి లేదని ఇలాంటి సందర్భంలో ఈ క్రింది తెలిపిన మా డిమాండ్లు ను పరిష్కరించే దిశగా కమీషనర్ ఆలోచించాలని కోరుతూ పట్టణ విస్తరణకు అనుకూలంగా తగినంత కార్మికుల సంఖ్య పెంచాలని, కార్మికులందరికీ ఈఎస్ఐ కార్డులు వెంటనే ఇవ్వాలని, చనిపోయిన కార్మికుల కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వాలని, కనీస వేతనం ఇరవై ఆరు వేల రూపాయలు ఇవ్వాలని, కార్మికులకు అందరికీ యూనిఫారం.. చెప్పులు ... సబ్బులు .నూనె వెంటనే ఇవ్వాలని, అర్హులైన పేద కార్మికుల గానూ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రభుత్వం ఇప్పటికే మంజూరు చేసిన సంక్షేమ పథకాలన్నీ కార్మికులకు వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాం లేనియెడల భవిష్యత్తులో ఈ సమస్యల పైన పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము.

# అణగారిన వర్గంలో పుట్టడమే పాపమా...?

### మాజీ ఎంపీపీ బాబురావు ఆరోపణ



చింతపల్లి, (విశాఖ సమాచారమ్): అణగారిన వర్గంలో పుట్టడమే పాపమా...? తన ఎంపీపీ పదవిని అర్థంతరంగా రద్దు చేయడం ఏమిటని చింతపల్లి మాజీ ఎంపీపీ వంతల బాబురావు అన్నారు. సామాజిక వర్గం (పీవీటిజి) కుల పెద్దలు వంతల సుబ్బారావు, గురుమూర్తి లతో కలిసి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి హనుమాన్ జంక్షన్, రంగా సెంటర్, పాత బస్టాండ్ మీదుగా సంత బయులు వరకు ప్లకార్డులు చేత భూని పీవిటిజ వర్ధిల్లాలి, పివీటీజీలను చిన్న చూపు చూడటం, ఎంపీపీ పదవిని కుట్రపూరితంగా తొలగించటం, కుల చిచ్చు మానుకోవాలని ఆ ప్లకార్డులలో ముద్రించి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోలేదని ఇప్పుడిప్పుడే తమ కులాలు బయట ప్రపంచానికి పరిచయం అవుతున్న క్రమంలో తన పదవిని కొంతమంది పెద్దలు తొలగించడం బాధాకరమన్నారు. అటువంటి సంఘటనలు పునరువృతం కాకుండా పార్టీ పెద్దలు చూడాలని విజ్ఞప్తి చేశారు. బాబురావు ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీ ఉద్దేశం ఏమిటో ఎవరికి అర్థం కాక ప్రజలు తలలు పట్టుకుంటున్నారు. కేవలం ఆ సామాజిక వర్గం బలం ఇతరులకు పరిచయం చేయడానికే ర్యాలీ చేసినట్టు పలువురు గుసగుసలాడుకుంటున్నారు. ఈ ర్యాలీ నేపథ్యంలో మండల కేంద్రంలో ఎక్కడ, ఎటువంటి విధ్వంసకర సంఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక ఎస్సై షరిఫ్ మహమ్మద్ అలీ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ర్యాలీలో సుమారు 300 మంది పివిటిజ కులస్తులు. పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి... నూతన పంథా...



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లాలో "స్పందన" సమస్యల పరిష్కారానికి ప్రయోగాత్మకంగా "స్పందన ప్లస్" నూతన పంథాకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలోనే తొలిసారిగా స్పందన ప్లస్ కార్యక్రమానికి నాంది పలికారు. స్పందన కార్యక్రమంలో వస్తున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవడంతో పాటు త్వరితగతిన పరిష్కారం కోసం చర్యలు చేపట్టారు. రెవిన్యూ సమస్యల పరిష్కారానికి మే నెలలో ప్రత్యేక రెవిన్యూ స్పందన కార్యక్రమం చేపట్టి వాటిని గుర్తించి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ప్రస్తుతం రెవిన్యూ - పోలీసు శాఖలతో సంబంధం కలిగిన సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, పోలీసు సూపరింటెండెంట్ వి.విద్యాసాగర్ నాయుడు చొరవ తీసుకుని ఇరు శాఖల సమన్వయంతో పరిష్కారానికి ముందడుగు వేశారు. ఈ మేరకు శుక్రవారం ఇరు శాఖల సమన్వయ వీడియో కాన్ఫరెన్స్ ను మండల అధికారులు, స్పందన అర్జీదారులతో నిర్వహించారు. అనంతరం మీడియా ప్రతినిధుల సమావేశంలో జిల్లా నిశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాదాన్యత మేరకు స్పందన అర్జీలు సకాలంలో పరిష్కరించడం ధ్యేయమని చెప్పారు. అర్జీలపై పది రోజులలో నివేదిక సమర్పించాలని మండల అధికారులను ఆదేశించామని అన్నారు. స్పందనలో అందిన అర్జీలను విభజించి మండలాలకు పంపిస్తున్నట్లు చెప్పారు. కొమరాడ, మక్కువ, సీతానగరం మండలాల్లో అందిన అర్జీలపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని చెప్పారు.పోలీసు సూపరింటెండెంట్ వి.విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ అర్జీదారులు కార్యాలయాల చుట్టూ తిరగరాదని అన్నారు. వివిధ శాఖలు అర్జీదారులతో కూర్చొని అక్కడికక్కడే పరిష్కారం చేయాలని లక్ష్యం అన్నారు. ఆక్రమణదారులపై బైండ్ ఓవర్ కేసులు పెట్టాలని సూచించినట్లు ఆయన చెప్పారు. పేదలు, బడుగువారు, వృద్దులు, మహిళలు స్పందనకు వస్తున్నారని ఆయన అన్నారు. అర్జీలలో వాస్తవాలు పూర్తిగా తెలుసుకుని పరిష్కార మార్గాలు చేపట్టడం ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, అదనపు ఎస్పీ డా.ఓ.దిలీప్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షపు నీటిని ఒడిసి పట్టాలి



విజయనగరం: వర్షపు నీటిని నిల్వ చేయడానికి తగిన ప్రణాళికను రెండు నెలల్లో సిద్ధం చేయాలని, నీతి అయోగ్ ప్రభరీ అధికారి జె.బాలాజీ కోరారు. జిల్లాలో వర్షపాతం అధికంగా ఉన్నప్పటికీ, దానిని నిల్వచేయడానికి తగిన యంత్రాంగం లేదని అన్నారు. వివిధ శాఖల అధికారులతో కలెక్టరేట్ ఆడిటోరియంలో, శుక్రవారం సాయంత్రం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో అమృత సరోవర్, జలజీవన్ మిషన్ పథకాలపై సమీక్షించారు.

జిల్లాలో ఆయా పథకాల అమలు తీరును, ప్రగతిని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ వివరించారు. జిల్లాలో పంటల పరిస్థితి, వర్షపాతం వివరాలను తెలిపారు. అమృత సరోవర్ పథకానికి జిల్లాలో 108 చెరువులను ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. వీటిలో ఇప్పటికే 51 చెరువుల పనులు పూర్తి చేశామన్నారు. ఈ పథకం క్రింద చేపట్టిన పనులు కారణంగా, చాలావరకు చెరువులు నీటితో కళకళలాడుతున్నాయని తెలిపారు. జలజీవన్ మిషన్ క్రింద 1621 పనులను ప్రతిపాదించడం జరిగిందని, ఇప్పటివరకు 156 పనులను పూర్తి చేశామని చెప్పారు. వీలైనంత త్వరగా పనులను నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా ప్రభరీ అధికారి బాలాజీ మాట్లాడుతూ, జిల్లాలో వర్షపాతం తగినంత ఉన్నప్పటికీ, వాన నీటిని సద్వినియోగం చేసుకోలేకపోతున్నామని చెప్పారు. అందువల్లే ఖరీఫ్‌తో పోలిస్తే రబీలో సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గుతోందని అన్నారు. రబీలో కూడా సాగు విస్తీర్ణం పెరగాలంటే, వర్షపు నీటిని తగినంతగా నిల్వ చేయాల్సి ఉందన్నారు. దీనికోసం చెరువులను పునరుద్దరించడంతోబాటు, చెక్‌డ్యాములు, నీటిని నిల్వచేసే కట్టడాలను నిర్మించాల్సి ఉందన్నారు. దీనికోసం రెండు నెలల్లో సమగ్ర ప్రణాళికను తయారు చేయాలని సూచించారు. డ్వామా, భూగర్భ జలశాఖ, నీటి పారుదల శాఖ, గ్రామీణ నీటి సరఫరా, అటవీశాఖ సంయుక్తంగా ఈ ప్రణాళికను రూపొందించాలని చెప్పారు. మొక్కలను నాటడమే కాకుండా, వాటి సంరక్షణకు తగిన చర్యలు తీసకోవాలని సూచించారు. జలజీవన్ మిషన్ పనులు జిల్లాలో నెమ్మదిగా జరుగుతున్నాయని అన్నారు. మార్చి నెలలోగా ఈ పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

## మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవం

విజయనగరం: జిల్లా వెనుబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, విజయనగరం వారి అధ్యక్షతన మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవంను తేది.09.10.2022 ఉదయం విజయనగరం ఉత్సవాలు, 2022 ర్యాలీ అనంతరం అయోద్య మైదానం స్టేజ్ నందు నిర్వహించబడును. సదరు జయంతి ఉత్సవంనకు అందరు విచ్చేయవలసినదిగా కోరుచున్నాం.

## స్పందన రద్దు

విజయనగరం: జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వారం వారం నిర్వహించే లిస్పందనలి వినతుల కార్యక్రమాన్ని 10.10.2022న శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర కారణంగా సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించబడదని జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి ఓ ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు .

## ట్రై మోటార్ బైక్స్‌ను పంపిణీ చేసిన జెడ్‌పి ఛైర్మన్

విజయనగరం: ముగ్గురు దివ్యాంగులకు మూడు ట్రై మోటార్ బైక్స్‌ను, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జెడ్‌పి ఛైర్మన్ మాట్లాడుతూ, డాక్టర్ రెడ్డి ల్యాబ్స్ అందజేసిన సిఎస్ఆర్ నిధులు సుమారు రూ. 3.20లక్షలతో, దివ్యాంగులకు మూడు ట్రై మోటార్ బైక్స్‌ను అందజేయడం జరిగిందని చెప్పారు. రెడ్డీ ల్యాబ్స్ సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుంటుందని అభినందించారు. కోవిడ్ సమయంలో కూడా వీరు అందించిన సాయం మరువలేనిదని పేర్కొన్నారు. చాలా గ్రామాల్లో రక్షిత త్రాగునీటి ట్యాంకులను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి ల్యాబ్స్ డైరెక్టర్ కెవిఎస్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

(1) టెండరు ప్రకటన నెం. eT-HQ-WAT-24-2022, తేదీ. 29.09.2022

పని పేరు: అడిషనల్ డివిజనల్ రైల్వే మేనేజర్ OP/వాల్తేరు డివిజన్ వారి అధికారిక వాడకం కొరకు 01 (ఒకటి) నెంబరు ఎ/సి రోడ్డు వాహనం ప్రీమియం SUV క్యాటగిరి అనగా టొయాట ఇన్నోవా క్రిస్టా, టొయాట ఇన్నోవా, టాటా హారియర్, టొయాట ఫార్చ్యూనర్ లేదా ఇతర సమానమైనది డ్రైవరు, ఫ్యూయల్ మరియు లూబ్రికెంట్సుతోపాటు 24 నెలలు కాలంనకు అద్దెకు సరఫరా చేయుట.

సుమారు పని విలువ: ₹13,21,081.88, బయానా: ₹26,400/-.

(2) టెండరు ప్రకటన నెం. eT-HQ-WAT-25-2022, తేదీ. 29.09.2022

పని పేరు: అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/ఎస్టేట్-I వాల్తేరు వారి పరిధిలో డివిజనల్ రైల్వే హాస్పిటల్ వద్ద కిచెన్ యొక్క బ్యాలన్స్ పనులు నిర్వర్తించుట.

సుమారు పని విలువ: ₹24,42,698.06 బయానా: ₹48,900/-.

(3) టెండరు ప్రకటన నెం. eT-HQ-WAT-26-2022, తేదీ. 29.09.2022

పని పేరు: అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/ఎస్టేట్-II/ వాల్తేరు వారి పరిధిలోని సీనియర్ సెక్షన్ ఇంజనీరు/వర్క్స్/MYD పరిధిలో కంచరపాలెం రోడ్డు నుంచి సీనియర్ సెక్షన్ ఇంజనీర్/పి.వే/ MYD వరకు లీడింగ్ టు మెకానికల్ డిపార్టుమెంట్ యొక్క RYD, MSL/CSL షెడ్ బి.టి రోడ్డు మెరుగుపరచుట/ మరమ్మతు చేయుట.

సుమారు పని విలువ: ₹70,08,464.14 బయానా: ₹1,40,200/-.

పని పూర్తి చేయు కాలం: (ప.నెం. 1 కొరకు) 24 (ఇరవై నాలుగు) నెలలు, (ప.నెం. 2 కొరకు) 04 (నాలుగు) నెలలు & (ప.నెం. 3 కొరకు) 08 (ఎనిమిది) నెలలు.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: (అన్ని టెండర్లకు) 25.10.2022న 1330 గంటలకు

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికీ అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహాకీయటమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్)/, వాల్తేరు

PR-579/N/22-23


## 13 వ వార్డు లో మహా అన్నదానం



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 13 వ వార్డు పరిధిలోగల ఎస్ కె ఎం ఎల్ నగర్ లో స్థానిక మహిళ సంఘం ఆధ్వర్యంలో దుర్గాదేవి శరన్నవరాత్రి మహెూత్సవాల లో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ తూర్పు నియోజక వర్గ సమన్వయకర్త అక్కరమాని విజయ నిర్మల ,13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ, స్థానిక మహిళలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## దొరికిన బంగారుపు వస్తువు బాధిత కుటుంబానికి అందజేత



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): ఈ నెల 2 న పద మూడో వార్డు , రామకృష్ణాపురం వద్ద బి .ఆర్. టీస్ రోడ్ లో ఆటో, మినీ బస్సు యాక్సడెంట్ లో మరణించిన ముగ్గురు వ్యక్తులు లో ఒకరి 4 తులాల బంగారు ఆభరణం రామకృష్ణపురం టీడీపీ వార్డు నాయకులు మండలి జియన్న గ్రామ మాజీ సెక్రటరీ, గ్రామ అధ్యక్షులు డోల బైరవుడు కు ద దొరికింది ఆభరణాన్ని మృతి చెందిన దంపతులు ఇద్దరు కుమారులు, అల్లుడు తె తేజేశ్వరరావు కు 13వ వార్డు టీడీపీ అధ్యక్షులు పాంత్రకండ ధర్మారావు సమక్షంలో ఆభరణం అందజేసి నిజాయితీ ని చాటుకున్నారు. అందుకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలి



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): గిరిజనల భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ (ఎం ఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి సంఘం లు కోరారు. ఈ మేరకు శుక్రవారం పార్వతీపురం మండలం, పెడమరికి పంచాయతి, శివం దొరవలస గ్రామానికి చెందిన పలువురు గిరిజనులుతో ఆయన స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు . అనంతరం తహశీల్దార్ శివన్నారాయన కు వినతిపత్రం అందజేసి సమస్యను తెలియజేసారు. పట్టణానికి చెందిన మాజీ సైనికడు కి ప్రభుత్వం వారు నిబంధనల ప్రకారం కొంత భూమిని కేటాయించాగా .. సదరు ఆ వ్యక్తి ఆభూమితో పాటు మరికొంత భూమిని ఆక్రమించుకొని గిరిజనులు వేసిన కంది మొక్కలను తన మనుషులతో పీకి వేశారని, ఈ విషయాన్ని గతంలో జిల్లా ఉన్నత అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తెలియజేయడం జరిగిందని, అయినా నేటికీ ఆయన పై ఏ చర్యలు తీసుకోలేదని వాపోయారు. కావున తమరు స్పందించి సుమారు 34 మంది గిరిజనలు సాగుచేసుకుంటున్న భూమిని గిరిజనులకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మెల్లికి. చిన్నారావు, కొండ గౌరి. శశిరేఖ, నామాల. గంగ, శిర పాడు. మంగ, నీలమ్మ, రాణి ,భారతీ, ప్రమీల ,విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు

# 100వ రోజుకు చేరుకున్న అలజంగి పర్యటన



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** పిండిలోవలో 12లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన ఇంటి ఇంటికీ కుళాయిలు ఘనంగా ప్రారభం చేసి గ్రామప్రజల దశాబ్దాల మంచి నీటి సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు నేడు 100వ రోజు కావడంతో నియోజకవర్గం వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద యెత్తున పిండిలోవ గ్రామం తరలి వచ్చి ఎమ్మెల్యే కి శుభాకాంక్షలు తెలియచేతపార్వతీపురం రూరల్: ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో 100వ రోజు "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం ఈరోజు ఉదయం 11:00 గంటలకు పార్వతీపురం మండలం, ములగ (సచివాలయం), వెలగవలస పంచాయతీ, స్వచ్ఛమైన గిరిజనులంతా నివసించే పిండిలోవ గ్రామంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి స్థానిక ప్రజలు, నాయకులు అంతా ఘనంగా స్వాగతం పలకడం జరిగినది. అనంతరం ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలతో కలిసి గడప గడపకు వెళ్లి ప్రజలను కలుసుకుని వారికి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించి వారికి అర్హత కలిగి ఏమైనా పథకాలు అందకపోతే వారి వివరాలు తెలుసుకుని అధికారులచే నమోదు చేయించి రానున్న కాలంలో సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజల దశాబ్దాల త్రాగునీరు సమస్యకు శాశ్వత పరిష్కారం చేసి చూపుతూ ఈరోజు తన చేతులు మీదుగా 12 లక్షల రూపాయల అంచనా వ్యయంతో జలజీవన్ మిషన్ పథకం ద్వారా నిర్మించిన ఇంటి ఇంటి కుళాయిలు ప్రారంభం చేసి గ్రామ ప్రజానీకానికి త్రాగు నీరు విడుదల చేయడం జరిగినది. ఎమ్మెల్యే గత మే 11వ తేదీన ప్రారంభించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సరిగ్గా నేటికీ 100 రోజులు పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భంగా గ్రామంలో గిరిజనుల మధ్య కేక్ కట్ చేసి వారికి తినిపించి ప్రజలందరిలో కలిసి ఆనందం పంచుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కి నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు బలిజిపేట, సీతానగరం మండలాల నుంచి తరలి వచ్చి గజ మాలతో ఘనంగా సత్కరించి పెద్ద యెత్తున శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా కేక్ కట్ చేయించి ఒకరికి ఒకరు తినిపించుకుని ఎమ్మెల్యే కి హార్దిక అభినందనలు తెలియజేశారు.

# లాభదాయక పంటల వైపు రైతులను ప్రోత్సహించండి



విజయనగరం, అక్టోబర్ 07 : సంప్రదాయ పద్ధతుల్లో.. సంప్రదాయ పంటలను పండించే రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించటం ద్వారా లాభదాయకమైన ఇతర పంటలు వేసేలా రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ అధికారులను, సచివాలయ సిబ్బందిని కలెక్టర్ ఎ. సూర్యకుమారి ఆదేశించారు. ఈ-క్రాప్ అథెంటికేషన్ ప్రక్రియ, ధాన్యం కొనుగోలుకు సంబంధించి తీసుకుంటున్న చర్యలు, ఇతర సేవలను పరిశీలించే నిమిత్తం ఆమె శుక్రవారం డెంకాడ మండలంలోని శింగాపురం, గొలగాం రైతు భరోసా కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ క్రమంలో అక్కడ అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఈ-క్రాప్ లో నమోదైన పంటల వివరాలను తనిఖీ చేస్తూ రైతులందరూ ఒకే రకమైన పంటలను సాగు చేస్తున్నారని, స్థానిక మట్టి నమూనాలను సేకరించి అనుకూలమైన ఇతర పంటలను సూచించాలని మండల వ్యవసాయ అధికారిణి పి. నిర్మలను, రైతు భరోసా కేంద్ర సిబ్బందిని ఆదేశించారు. వరి, మామిడికి బదులుగా నేల సారవంతాన్ని బట్టి ఇతర పంటలు సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని, అవగాహన సదస్సులు పెట్టడం ద్వారా వారిలో సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు.

ఈ క్రమంలో శింగాపురం గ్రామ వార్డు సచివాలయాన్ని కూడా ఆమె సందర్శించారు. అక్కడ అందుతున్న సేవలపై ఆరా తీశారు. రీ-సర్వే ప్రక్రియ సజావుగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆమె వెంట వచ్చిన డెంకాడ తహశీల్దార్ ఆదిలక్ష్మిని కలెక్టర్ ఆదేశించారు. సిబ్బంది బాధ్యతగా వ్యవహరించి ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఈ సందర్బంగా సూచించారు. ఎడ్యుకేషన్ & వెల్ఫేర్ అసిస్టెంట్ తరచూ పాఠశాలలను సందర్శించాలని అక్కడ పరిస్థితిని తెలుసుకోవాలని చెప్పారు. డ్రాపౌట్లు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించి వైద్యాధికారులకు తెలియజేయాలని ఏఎన్ఎంకు సూచించారు.

ఆమె వెంట డెంకాడ తహశీల్దార్ ఆదిలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి పి. నిర్మల, ఇతర అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదిరులు ఉన్నారు.

# కమనీయంగా ఉత్సవ వైభవం



**విజయనగరం:** సాంస్కృతిక రాజధానిగా పేరొందిన విజయనగరం లో ఉత్సవాలు అంటేనే ప్రతి ఒక్కరి మదిలో ఆనందోత్సాహం నిండిపోతుంది. ఎక్కడ ఉన్నా ఈ ఉత్సవాల కోసం భక్తి భావంతో ఆరాటంగా వచ్చి అమ్మవారి ఆశిస్సులతో పాటు మూడు రోజుల ఉత్సవాల వైభవాన్ని ఆద్యంతం తిలకించి పులకించి వెళతారు ఈ జిల్లా వాసులు. శ్రీ పైడితల్లి అమ్మవారి పండగ సందర్భంగా నిర్వహిస్తున్న విజయనగరం ఉత్సవాలకు నగరం సర్వాంగ సుందరంగా తయారయ్యింది. అక్టోబరు 9,10,11 తేదీలలో మూడు రోజుల పాటు ప్రజలకు అమ్మవారి పండగ సందడి తో పాటు వీనుల విందుగా వినోదాన్ని అందించడానికి జిల్లా కలెక్టర్ శ్రీమతి సూర్య కుమారి పర్యవేక్షణ లో జిల్లా యంత్రాంగం సమాయత్తం అవుతోంది. జిల్లా భారీగా వర్షాలు కురుస్తున్నప్పటికి కలెక్టర్ నేతృత్వంలో ఉత్సవాల ఏర్పాట్లలలో అధికార యంత్రాంగం చురుకుగా పనిచేస్తున్నారు. ఇప్పటికే పలు వేదికల వద్ద నిర్వహించవలసిన కార్యక్రమాలను రూపొందించడం, వేదికల వారీగా ఇంచార్జ్ లను నియమించడం, నిర్వహణకు తగు ఏర్పాట్లు, నిధులు, విధులు, కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం అయ్యాయి. జిల్లా కలెక్టర్ తో పాటు రాష్ట్ర విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, ఉప సభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి, జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ మజ్జి శ్రీనివాస రావు తదితరులు అధికారులతో మూడు సార్లు ఏర్పాట్ల పై సమీక్షించి దిశా నిర్దేశం చేసారు. ప్రజల పండుగ అయినందున ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ఎక్కడ అసౌకర్య లేకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు, శాశ్వత సభ్యులు సమన్వయంగా పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలనీ చెప్పడం జరిగింది. కోవిడ్ కారణంగా గత రేండేళ్లుగా ఉత్సవాలకు దూరంగా వుండి నిర్వహించనందున ప్రజలంతా ఈ ఉత్సవాల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు.

**భారీ ప్రారంభోత్సవ రాలీ ఇలా :** జిల్లాకు చెందిన కళాకారులు , పాఠశాలల , కళాశాలల, ఇంజనీరింగ్, , మెడికల్ విద్యార్థులు, పలు స్వచంద సంస్థల సభ్యులు, లాయర్లు, వైద్యులు , అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, ఇతర సంస్థల నుండి సుమారు 10 వేల మంది సభ్యులతో నిర్వహించే ప్రారంభోత్సవ రాలీ వీనుల విందు చేయనున్నది. ఈ రాలీ లో పులివేషాలు, సాము గరిడీలు, తప్పెటగుళ్ళు, కోలాటం, కత్తిసాము, జానపద కళా రూపాలు, నృత్య రూపకాలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో కాదు రమణీయంగా సాగనున్నది. రాలీ ని అమ్మవారి గుడి వద్ద 9వ తేదీన ఉదయం 9 గంటలకు జెండా ఊపి ప్రారంభించిన తర్వాత అక్కడి నుండి 3 లాంప్స్ కూడలి, డిసిసిబి, కోట, సింహాచలం మేడ, ఆనందగజపతి ఆడిటోరియం వద్ద నుండి అయోధ్య మైదానం వెనుక మార్గం ద్వారా మైదానం లోనికి అనుమతిస్తారు. అక్కడ ముఖ్య అతిధుల ప్రసంగం అనంతరం ఆనంద గజపతి ఆడిటోరియం లో ప్రారంభ కార్యక్రమాలు జరుగుతాయి. రాలీ సమీకరణ కోసం అమ్మవారి గుడి నుండి గంటస్తంభం వరకు 6 జోన్లు గా, 58 బృందాలుగా విభజించి ప్రతి జోన్ వద్ద, ప్రతి బృందానికి ఒక ఇంచార్జ్ ను నియమించి, రాలీని క్రమబద్ధంగా నడిపించడానికి 67 మంది వ్యాయామ ఉపాధ్యాయుల్ని నియమించడం జరిగింది. రాలీ పొడుగునా పులివేషాలతో, పలు విన్యాసాలతో, కళా జాతాల ప్రదర్శనలతో , డప్పుల హోరుతో సుమారు 2 గంటల పాటు సాగుతుంది.

**ప్రారంభోత్సవ వేడుకల వేదిక ఆనందగజపతి ఆడిటోరియం :**

రాలీ అనంతరం ఆనందగజపతి ఆడిటోరియంలో ఉదయం 11 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమౌతాయి. మహారాజ సంగీత నృత్య కళాశాల ఆధ్వర్యంలో కూచిపూడి, భారత నాట్యం నృత్యాలతో పాటు నాదస్వరం, డోలు, గాత్రం , సన్నాయి వంటి సంప్రదాయ సంగీత కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడానికి సిద్ధం అవుతున్నారు. మహారాజ సంగీత కళాశాల ఆధ్వర్యం లో 5 విభాగాల్లో నిర్వహించిన పోటీలకు 6 జిల్లాల నుండి కళాకారులు పాల్గొన్నారు. సెమి ఫైనల్స్, ఫైనల్స్ పోటీలు 9, 10 తేదీలలో ఆనంద గజపతి ఆడిటోరియం లో నిర్వహిస్తారు. వీరిలో గెలుపొందిన వారికీ 10 వ తేదీ సాయంత్రం బహుమతి ప్రదానం ఉంటుంది.

**నాటకరంగానికి వేదిక గురజాడ కళా క్షేత్రం :**

నాటక రంగానికి చెందిన స్థానిక కళా కరులచే నాటకాలు, నాటికలు, పౌరాణిక డ్రామా లోని ఘట్టాలు, ఏక పాత్రాభినయాల ప్రదర్శనకు గురజాడ కళా క్షేత్రం వేదికగా సిద్ధం అయ్యింది. 9 వ తేదీన నిమర్జనం, మద్యం లో మానవుడు, పగ, కోటికొక్కడు, రేపు నాటకాలతో పాటు 20 మంది ఏక పత్రభినయాల ప్రదర్శనకు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. అదే విధంగా 10 వ తేదీన ఈ వేదిక పై నైవేద్యం, కన్యాశుల్కం, రాయి, పద్మవ్యూహం తదితర నాటకాలను , 23 మంది ఏక పత్రభినయాల ప్రదర్శనకు , బాలనాగమ్మ, హరిశ్చంద్ర ఘట్టాల ప్రదర్శనకు తమ పేర్లను నమోదు చేసుకున్నారు.

**అయోధ్యమైదానం లో మెగా మ్యుజికల్ నైట్ :**

ప్రముఖ సినీ వర్ధమాన గాయకులచే మెగా మ్యుజికల్ నైట్ కార్యక్రమం 10 వ తేదీన సాయంత్రం 5 గంటల నుండి జరుగుతుంది. గణపతి శర్మ చే క్లాసికల్ అండ్ సినీ మ్యూజిక్ ఫ్యుజన్ , సంప్రదాయం బృందం చే క్లాసికల్ డాన్స్ విత్ వెస్టర్న్ ఫ్యుజన్ , ఫోక్ వెస్టర్న్ ఫ్యుజన్ ఉంటుంది. బుల్లితెర యాంకర్ హరితేజ, మిమిక్రి ఆనంద్ కల్పన, ధనుంజయ్, నిహాల్, శ్రవణ భార్గవి, బాలాజీ, హరికృష్ణ, సురభి శ్రావని తదితర సినీ గాయకులు ఈ కార్యక్రమం లో పాల్గొంటున్నారు. పాటలతో పాటు పప్పెట్ షో, స్పెషల్ గెటప్స్, ఫైర్ డాన్స్, వెస్టర్న్ డాన్స్, జగ్లార్ షో, లేసర్ షో, తదితర వినోద కార్యక్రమాలు జరగనున్నాయి. పెట్ డాగ్ షో, ఈ వేదిక వద్ద డ్వాక్రా బజార్, ఫుడ్ ఫెస్టివల్, ప్రభుత్వ అభివృద్ధి పథకాల పై పలు స్టాల్స్ ప్రదర్శన ఉంటుంది.

9 వ తేదీన ఉదయం 10 గంటలకు ఒకే సారి అన్ని వేదికల వద్ద కార్యక్రమాలు ప్రారంభం అవుతాయి. మహారాజ కోట లో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యం ల్ సైన్సు ఫేర్, ఫోటో , క్రాఫ్ట్ తదితర ఎక్సిబిషన్లు , స్టాంప్స్, కాయిన్ ప్రదర్శన ఉంటుంది. సుమారు 100 పాఠశాలల నుండి పోజేక్టులు ప్రదర్శన లో చోటు చేసుకుంటున్నట్లు డి.ఈ.ఓ తెలిపారు. మహారాజా సంగీత నృత్య కళాశాల లో ఉద్యాన శాఖ ఆధ్వర్యం లో పుష్ప, ఫల ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో మెడిసినల్ ప్లాంట్స్, బోన్సాయ్ మొక్కల ప్రదర్శన, కిచెన్ గార్డన్, టెర్రస్ గార్డెన్, నక్షత్ర వనం, సేల్ఫీ పాయింట్స్ విత్ ఫ్లవర్స్ , ఫ్లవర్ జ్యూవలరీ తదితర 14 రకాల ప్రదర్శనలను ఏర్పాటు చేస్తున్నారు


శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్




కావల్సిన వారు సంప్రదించండి:
9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్షిప్ కొరకు సంప్రదించండి.స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179

## పాత కరెన్సీని స్వామీజీ కొత్తనోట్లుగా మారుస్తాడని ప్రచారం.. రూ.1.65 కోట్ల పాతనోట్ల పట్టివేత!



**సూర్యపేట:** రద్దయిన పాతనోట్లను ఓ స్వామీజీ కొత్త కరెన్సీగా మారుస్తాడని నమ్మి రూ. 1.65 కోట్లు తరలిస్తున్న ముఠాను ములుగు జిల్లా పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. సూర్యాపేట జిల్లా కేశవాపూర్‌కు చెందిన పప్పుల నాగేంద్రబాబు అప్పుల పాలు కావడంతో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం వచ్చే వ్యాపారం చేయాలని భావించాడు. ఈ క్రమంలో తన స్నేహితుడైన కోదాడ మండలం సాలర్గింగ్‌పేటకు చెందిన శ్రీరాముల నాగేశ్వరరావు అలియాస్ నగేశ్‌ను కలిసి విషయం చెప్పాడు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఓ బాబా పాత కరెన్సీని కొత్త నోట్లుగా మారుస్తాడని నాగేంద్రబాబును నగేష్ నమ్మించాడు. అతడి మాటలు నమ్మిన నాగేంద్రబాబు హైదరాబాద్‌కు చెందిన వెంకటరెడ్డి, నవీన్‌రెడ్డికి రూ. 5 లక్షలు ఇచ్చి వారి నుంచి దాదాపు రూ. 2 కోట్ల విలువైన రద్దయిన పాత కరెన్సీ, దొంగనోట్లను కొనుగోలు చేశాడు.


ఆ సొమ్ము తీసుకుని భద్రాచలం నుంచి వెంకటాపురం మీదుగా హైదరాబాద్ తరలిస్తుండగా వాహన తనిఖీల్లో పట్టుబడ్డారు. వారి నుంచి పాత కరెన్సీ, దొంగ నోట్లు, రెండు కార్లు, 9 ఫోన్లు, రూ. 5 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. నాగేంద్రబాబు, నాగలింగేశ్వరరావుతోపాటు భద్రాచలం ఏఎంసీ కాలనీకి చెందిన మారె సాంబశివరావు, ములుగు జిల్లా వెంకటాపురానికి చెందిన బెజ్జంకి సత్యనారాయణ, నారాయణపేట జిల్లా మద్దూరు మండలం ఎక్కనాడే గ్రామానికి చెందిన వడ్డి శివరాజ్, హైదరాబాద్ ఉప్పల్ బుద్ధానగర్‌కు చెందిన ఆయుర్వేద వైద్యుడు గంటా యాదగిరి, మలకపేట బ్యాంక్ కాలనీకి చెందిన ఠాకూర్ అజయ్‌సింగ్, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఒకరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## క్షీణించిన రూపాయి విలువ



**ముంబై:** అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ శుక్రవారం మరింత పతనమైంది. ఉదయం 82.33 వద్ద స్టాక్ మార్కెట్లో ట్రేడింగ్ అయ్యింది. నిన్నటితో పోలిస్తే ఇవాళ రూపాయి విలువ 16 పైసలు డౌన్ అయ్యింది. ప్రపంచ వ్యాప్తంగా ఇంధన ధరలు పెరగడం, స్వదేశీ మార్కెట్‌లో నెగటివ్ ట్రెండ్ వల్ల రూపాయి విలువ మరింతగా దిగజారిపోయింది. డాలర్‌తో పోలిస్తే జీవితకాలంలో అత్యంత కనిష్టానికి పడిపోయింది.ఇవాళ ఉదయం 82.19 వద్ద రూపాయి ట్రేడింగ్ మొదలైంది. ఆ తర్వాత ఓ దశలో 82.33 కు ట్రేడింగ్ చేరుకున్నది. దీంతో గత రాత్రితో పోలిస్తే ట్రేడింగ్‌లో రూపాయి విలువ 16 పైసలు తగ్గినట్లు విశ్లేషకులు వెల్లడించారు. గురువారం తొలిసారి ట్రేడింగ్‌లో 82 కన్నా తక్కువగా క్లోజ్ అయ్యింది.గురువారం ఒక్కసారిగా రూపాయి విలువ కుప్పకూలింది. చరిత్రలో తొలిసారిగా 82 మార్క్ దిగువకు పడిపోయింది. 55 పైసలు నష్టపోయి 82.17 వద్ద ముగిసింది. ఫారెక్స్‌మార్కెట్లో ట్రేడింగ్ ప్రారంభంలో 81.52 స్థాయి వద్ద రూపాయి సానుకూలంగా ప్రారంభమైనప్పటికీ, అంతర్జాతీయ మార్కెట్లో డాలరు బలపడటంతో స్థానిక కరెన్సీ క్రమేపీ క్షీణించింది. గత ట్రేడింగ్ రోజైన మంగళవారం రూపాయి 20 పైసలు పెరిగి 81.62 వద్ద ముగిసింది.చమురు ఎగుమతి దేశాల మండలి ఒపెక్ ఉత్పత్తిలో కోత విధించడంతో ప్రపంచ మార్కెట్లో క్రూడ్ ధర బ్యారల్‌కు 93.80 డాలర్లకు పెరిగిందని, దీంతో రూపాయి తీవ్ర ఒడిదుడుకులకు లోనయినట్టు ఫారెక్స్ ట్రేడర్లు తెలిపారు. అమెరికాలో సర్వీసుల పీఎంఐ, ప్రైవేట్ పేరోల్స్‌కు సంబంధించి సానుకూల గణాంకాలు వెలువడటంతో డాలర్ బలపడిందని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఫారెక్స్ నిపుణుడు గౌరాంత్ సోమయ్య చెప్పారు.

## ఉప సభాపతులు పుస్తకావిష్కరణ



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** విజయనగరం జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ రచయిత, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తెలుగు భాషా విశిష్ట సేవా పురస్కార గ్రహీత సముద్రాల గురుప్రసాద్ రాసిన ఉప సభాపతులు అనే పుస్తకాన్ని పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ శుక్రవారం ఉదయం చీపురుపల్లిలో ఆయన స్వగృహంలో ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆవిర్భవించక ముందునుండి 1952లో డిప్యూటీ స్పీకర్‌గా చేసిన సక్రప్ప పంపనగౌడ్ నుండి ప్రస్తుతం ఆ పదవిని అధిరోహించిన కోలగట్ల వీరభద్రస్వామి వరకు గల 23 మంది డిప్యూటీ స్పీకర్ల రాజకీయ జీవిత విశేషాలపై రాసిన పుస్తకం బాగుందని రచయితను బెల్లాన అభినందించారు.

## మెక్సికోలో దారుణం.. దుండగుల కాల్పుల్లో చట్టసభ్యురాలు, మేయర్ సహా 21 మంది మృతి



మెక్సికోలో దుండగులు జరిపిన కాల్పుల్లో మేయర్, చట్టసభ్యురాలు సహా 21 మంది ప్రాణాలు కోల్పోయారు. శాన్ మిగేల్ టోటోలాపన్ పట్టణంలో మేయర్ కొన్రాడో మెనండోజా అల్మెడా అధ్యక్షతన సమావేశం జరుగుతుండగా దుండగులు విచక్షణ రహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో మేయర్, మాజీ మేయర్ అయిన ఆయన తండ్రి సహా 20 మంది మృతి చెందారు. ఘటన అనంతరం నిందితుల కోసం ఆర్మీ, నేవీ రంగంలోకి దిగింది.

2015-17 మధ్య గెరెరోను నాశనం చేసిన లాస్ టెక్విలెరోస్ క్రిమినల్ గ్యాంగుపై ఈ దాడి జరిగినట్టు అనుమానిస్తున్నారు. ఈ గ్యాంగ్ నాయకుడు రెబెలో జాకోబ్ డి అల్మోంటో హతమయ్యే వరకు ఈ ప్రాంతంలో మేయర్‌లను ఈ గ్యాంగు బెదిరిస్తూ ఉండేది. మేయర్ అల్మెడాకు చెందిన పార్టీ పార్టిడో డి లా రెవెల్యూసియన్ డెమొక్రటికా (పీఆర్‌డీ) ఈ ఘటనను ఖండించింది. కాగా, మోరెలోస్ రాష్ట్రంలోని క్యుర్నవాకాలో జరిగిన మరో ఘటనలో చట్టసభ్యురాలు గాబ్రియెలా మరీన్ ప్రాణాలు కోల్పోయారు. బైక్‌పై వచ్చిన దుండగులు ఆమెను అతి సమీపం నుంచి కాల్చి చంపారు.

# రిఫైన్డ్ ఆయిల్స్ హాని చేస్తాయా..?



ఒకప్పుడు స్వయంగా మిల్లులో నూనె పట్టించుకుని వాడుకోవడమే అందరూ చేశారు. కానీ, పెద్ద పెద్ద కంపెనీలు వంట నూనెల వ్యాపారంలోకి రావడంతో సంప్రదాయ విధానాలు చిన్నబోయాయి. ఇప్పుడు మనం వాడుకుంటున్న అన్ని రకాల నూనెలు కూడా రిఫైన్డ్ చేసినవే. మనం ఎలాంటి వంట నూనె వాడుకుంటున్నామనేది.. ఆరోగ్యం విషయంలో ప్రధానం అవుతుంది. ఆహారంలో ప్రధాన ముడి సరుకు అయిన వంట నూనెలను రిఫైన్డ్ చేసినవి వాడుకోవడం మంచిదేనా? మన ఆరోగ్యంపై వీటి ప్రభావం ఏ మేరకు ఉంటుందో తెలుసుకుందాం.

**రిఫైన్డ్..?** వంట నూనెలను రిఫైన్డ్ చేయడం అంటే శుద్ధి చేయడం. కానీ, ఈ శుద్ధి ప్రక్రియ ఎన్నో విధాలుగా ఉంది. రసాయనాలతో శుద్ధి చేసే విధానాన్నే దాదాపు అన్ని కంపెనీలు అనుసరిస్తున్నాయి. దీంతో ఈ నూనెలు వినియోగించే వారి ఆరోగ్యంపై దుష్ప్రభావాలు కనిపిస్తున్నాయి. రిఫైన్డ్ ప్రక్రియలో భాగంగా నూనెను యాసిడ్ తో ట్రీట్ చేస్తుంటారు. లేదంటే ఆల్కలీతో ప్యూరిఫై చేస్తారు. లేదంటే బ్లీచ్ చేస్తుంటారు. నూనెను వడగట్టి డియోడరైజ్ చేస్తారు. వీటన్నింటికీ హెక్సేన్ తదితర రసాయనాలు అవసరమని అపోలో హాస్పిటల్స్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ శరద్ జైన్ వివరించారు.

**హాని చేస్తాయా?** రిఫైన్డ్ ఆయిల్స్ వాడడం వల్ల ఎల్డీఎల్ కొలెస్ట్రాల్ (చెడు), ట్రై గ్లిజరైడ్స్ తో పాటు ఇన్సులిన్ స్థాయిలు పెరుగుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. హానికారక రసాయనాలతో వంట నూనెలను రిఫైన్డ్ చేయడం వల్ల ఇన్ఫ్లమేషన్ కు కారణమయ్యే ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్స్ పెరిగేందుకు కారణమవుతోంది. ఇది ఇన్సులిన్ స్పందనను మరింత తగ్గిస్తుందని, దీంతో శరీర కణాల్లో ఇన్ఫ్లమేషన్ మరింత పెరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. ఎన్నో అధ్యయనాలు, పరిశోధనల ఫలితాలను పరిశీలిస్తే రిఫైన్డ్ నూనెలతో మన ఆరోగ్యానికి నష్టమే కలుగుతుందని తెలుస్తోంది.

దీనికితోడు రిఫైన్డ్ నూనెలను ఒకటికి రెండు సార్లు మళ్లీ మళ్లీ కాచి వాడుకోవడం మరింత ప్రమాదకరం. అదే నూనెను మళ్లీ కాచి వాడుకోవడం ద్వారా అనర్థాలు వస్తాయని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా కేన్సర్ రిస్క్ ఎక్కువగా ఉంటుంది. రిఫైన్డ్ వంట నూనెల వినియోగంతో దీర్ఘకాలంలో రక్తపోటు పెరుగుతుంది. గుండె జబ్బులు రావచ్చు. కనుక రిఫైన్డ్ నూనెలను పక్కన పెట్టి దగ్గరుండి తీసిన వంట నూనెను వాడుకోవడమే సురక్షితం.

# మార్చి 31 నాటికి అన్నిరోడ్లను బాగు చేయాలి : సీఎం

**తాడేపల్లి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పురపాలక, పట్టణాభివృద్ధిశాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఈ సమీక్షలో నగరాల్లో పరిశుభ్రత, వేస్ట్ మేనేజ్‌మెంట్, మురుగునీటి శుద్ధి, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్, నగరాలు, పట్టణాల్లో సుందరీకరణ పనులు, పచ్చదనం పెంపు, టిడ్కో ఇళ్లు, వైఎస్సార్ అర్బన్ క్లినిక్స్, జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్స్ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వర్షాలు బాగా కురుస్తున్నాయని, మళ్లీ పట్టణాలు, నగరాల్లో రోడ్ల పరిస్థితిని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.

సీజన్ ప్రారంభం కాగానే మళ్లీ డ్రైవ్ చేపట్టాలని, మార్చి 31 నాటికి అన్నిరోడ్లనూ మళ్లీ బాగు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.గార్బేజ్ స్టేషన్ల కారణంగా పరిసరాల్లోని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఏమాత్రం ఉండకూడదన్నారు. ఇలాంటి చోట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టి నిర్వహణలో ఎలాంటి స్వచ్ఛ ప్రమాణాలు పాటిస్తున్నామనే దానిపై అవగాహన కల్పించాలని తెలిపారు. గార్బేజ్ స్టేషన్ల నిర్వహణ లోనూ అత్యుత్తమ విధానాలు పాటించా లని అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

**మున్సిపాల్టీలో మౌలిక సదుపాయాలపై నివేదికలు**



ప్రతి మున్సిపాల్టీలో కూడా వేస్ట్ ప్రాసెసింగ్ ప్రక్రియల అమలు తీరును పరిశీలించాలి. ప్రతి మున్సిపాల్టీలో కూడా ఈ ప్రక్రియ పూర్తిస్థాయిలో ఉందా? లేదా? అన్నదానిపై నిరంతరం పరిశీలన చేయాలి. మున్సిపాల్టీల వారీగా చెత్త శుద్ధిచేసే ప్రక్రియలో ఉన్న సౌకర్యాలు, వసతులు, మురుగునీటి శుద్ధి.. ఈ అంశాల్లో ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలు, కల్పించాల్సిన మౌలిక సదుపాయాలపై నివేదికలు తయారు చేయాలి. లేనివాటికి ఆ వసతులను కల్పించుకుంటూ మురుగునీటి శుద్ధి, వేస్ట్ మేనేజ్మెంట్‌లలో ప్రతిమున్సిపాల్టీ సంపూర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలి.

కృష్ణానది వరద ముంపు రాకుండా యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం రిటైనింగ్ వాల్ నిర్మించింది. గోడకు ఇటువైపున మురుగునీరు చేరకుండా తగిన చర్యలు తీసుకోవాలి.

అలాగే రిటైనింగ్ వాల్ బండ్‌ను చెట్లు, విద్యుత్ దీపాలు, ఏర్పాటుచేసి అందంగా తీర్చిదిద్దాలి.

ప్లాస్టిక్ ఫ్లెక్సీలను రాష్ట్ర ప్రభుత్వం నిషేధించింది.

దీన్ని సంపూర్ణంగా అమలు చేయడానికి సంబంధిత వ్యాపారులతో కలెక్టర్లు సమావేశాలు నిర్వహించాలి.

ప్లాస్టిక్ నుంచి క్లాత్ వైపు మళ్లడానికి కావాల్సిన ఆర్థిక వనరులను సమకూర్చుకునేందుకు అవసరమైన విధంగా వారికి తోడుగా నిలవాలి.

రుణాలు ఇప్పించి వారికి అండగా నిలవాలి. ఇప్పించిన రుణాలను సకాలంలో కట్టేవారికి ప్రభుత్వం నుంచే వడ్డీ రాయితీ కల్పించేలా ఆలోచనలు చేయాలి.

**జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు..**

జగనన్న కాలనీల్లో మురుగునీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలి. కాలక్రమేణా వీటిని ఏర్పాటు చేసుకుంటూ ముందుకు సాగాలి. పెద్ద కాలనీలు నిర్మాణం పూర్తయ్యే కొద్దీ.. కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన దిశగా ముందుకు సాగాలి. ప్రాధాన్యతా క్రమంలో నీళ్లు, డ్రైనేజీ, కరెంటు ఏర్పాటుచేసి తర్వాత మురుగునీటి శుద్ధి కేంద్రాలను కూడా ఏర్పాటు చేయాలి.. విజయవాడ నుంచి గన్నవరం ఎయిర్ పోర్టుకు వెళ్లే రహదారికి ఇరువైపులా సుందరీకరణ పనులపై అధికారులు సీఎం జగన్‌కు వివరాలు అందించారు. అంబేద్కర్ పార్కుకు వెళ్లే రోడ్లను అందంగా తీర్చిదిద్దాలని సీఎం జగన్ ఆదేశించారు.. వీటి తర్వాత విశాఖపట్నంలో సుందరీకరణ పనులు చేపట్టాలని తెలిపారు.

**జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్**

జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్ కార్యక్రమంపై శ్రద్ధపెట్టాలి. ప్రతి నియోజకవర్గానికి ఒక లే అవుట్‌ను తీర్చిదిద్దాలి. జిల్లాల వారీగా కలెక్టర్లతో దీనిపై సమీక్ష చేసి, ప్రత్యేక దృష్టిపెట్టాలి.

**వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకంపై సమీక్ష**

వైఎస్సార్ చేయూత లబ్ధిదారుల్లో సాధికారిత కోసం కృషిచేయాలి. ప్రతి ఏటా 45 ఏళ్లు నిండిన మహిళల్లో అర్హత ఉన్నవారికి వైయస్సార్ చేయూత కింద నేరుగా వారి ఖాతాల్లో డబ్బు జమచేస్తున్నాం. ఈ డబ్బు ద్వారా వారు స్వయం ఉపాధి పొందేలా తగిన చర్యలు తీసుకోవాలి. అర్హత సాధించిన తొలి ఏడాదిలోనే వారికి స్వయం ఉపాధి మార్గాలు చూపించడం ద్వారా వారిలో సంపూర్ణ సాధికారితకు కృషిచేయాలి' అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

ఈ సమీక్షా సమావేశంలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖమంత్రి ఆదిమూలపు సురేష్, సీఎస్ సమీర్ శర్మ, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ పి సంపత్ కుమార్, ఏపీ టిడ్కో ఎండీ సీహెచ్ శ్రీధర్, ఏపీయూఎఫ్ఐడీసీ ఎండీ లక్ష్మీషా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రైళ్ల రద్దుపై అసత్య ప్రచారం నమ్మకండి

**విజయవాడ:** విజయవాడ సెక్షన్‌లో సిగ్నలింగ్ పనుల కారణంగా ఈ నెల 20వ తేదీ నుండి 29వ తేదీ వరకు పలు రైళ్లు రద్దు చేయబడ్డాయని/పాక్షికంగా రద్దు చేయబడ్డాయని/ రీషెడ్యూలింగ్ చేయబడ్డాయని/ దారి మళ్లింపబడ్డాయని మీడియా గ్రూపులలో ఒక తప్పుడు సమాచారం ప్రసారం అవుతుంది.

డివిజన్‌లో అటువంటి పనులు ఏవీ చేపట్టడంలేదని మరియు విజయవాడ స్టేషన్ నుండి పైన తెలిపిన పనుల కారణంగా ఎలాంటి రైళ్లను రద్దు చేయలేదని/పాక్షికంగా రద్దు చేయలేదని/ రీషెడ్యూల్ చేయలేదని/ మళ్లింపబడలేదని విజయవాడ డివిజన్ రైల్వే ప్రజా సంబంధాల అధికారి ఎన్.ఎం.మంద్రూపకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

డివిజన్‌లో ఏదేని ముఖ్యమైన సమాచారం, రైళ్ల సమచారం, తాజా సమాచారం మరియు ఏవైనా మార్పులు ఉంటే వాటిని విజయవాడ డివిజన్‌లోని మా కార్యాలయం అధికారిక పత్రికా ప్రకటనలను విడుదలచేసి ప్రింట్/ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా మరియు అధికారిక సోషల్ మీడియా అందరికీ తెలియజేబడుతుందని, ప్రయాణీకులు దీన్ని గమనించాలని మరియు ప్రసారం అవుతున్న తప్పుడు సమాచారాన్ని పట్టించుకోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పోలీసు సంక్షేమ దినోత్సవ కార్యక్రమం సీపీ సమీక్ష



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పోలీసు సంక్షేమ దినోత్సవం సందర్భంగా మృతి చెందిన,పదవి విరమణ పొందిన పోలీసు కుటుంబాల సమస్యలను అడిగి తెలుసుకున్న నగర కమిషనర్.

పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా గౌరవ ఆంధ్రప్రదేశ్ డిజిపి కె.వి రాజేంద్ర నాథ్ రెడ్డి, ఐపియస్ ఉత్తర్వుల మేరకు నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నందు శుక్రవారం పోలీసు సంక్షేమ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.

పోలీసుల సంక్షేమానికి నగర పోలీసు శాఖ అన్నిరకాల చర్యలు తీసుకుంటుందని నగర పోలీస్ కమిషనర్ సి.హెచ్ శ్రీకాంత్, ఐ.పి.ఎస్., తెలిపారు.

ప్రమాదాలు ఇతరత్రా కారణాలతో మృతి చెందిన పోలీసుల కుటుంబాలతో పోలీసు సంక్షేమ దినోత్సవ కార్యక్రమం నిర్వహించి, పోలీసు కుటుంబాల సమస్యలను సి.పి గారు స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

పోలీసు కుటుంబసభ్యులు వారి ఫ్యామిలి బెనిఫిట్స్, GPF, లీవ్ నగదు, GIS, పెండింగ్ బిల్స్, APGLI, భీమా, భద్రత, పెన్షన్, కార్పస్ ఫండ్, కంపెషన్ జాబ్ తదితర బెనిఫిట్స్ పొందని వారు వారి సమస్యను సి.పి గారి దృష్టి కి తీసుకెళ్లారు సదరు సమస్యలకు కారణాలను డిపిఓ కార్యాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్న సి.పి గారు తక్షణమే వాటి పరిష్కారమార్గాన్ని తెలియజేసారు.

ఎటువంటి సమస్యలున్నా నగర పోలీసు కార్యాయంకు వచ్చి తమ సమస్యలను తెలియజేస్తే పరిష్కరిస్తానని సి.పి గారు హామి ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో డి.సి.పి(ఎల్&ఓ) శ్రీ సునీల్ సుమిత్ గరుడ్, ఐ.పి.ఎస్., డి.సి.పి(క్రైమ్స్) జి.నాగన్న , ఎ.డి.సి.పి(అడ్మిన్) ఎం.ఆర్.కే.రాజు, ఎ.డి.సి.పి(ఎస్.బి) శ్రీ కే.ఆనందరెడ్డి , ఎ.డి.సి.పి(క్రైమ్స్) డి. గంగాధర్ , ఎ.డి.సి.పి(ఎ.ఆర్) కే.సుబ్రహ్మణ్యం, ఎ.డి.సి.పి(ట్రాఫిక్ ) ఎస్. అరీఫుల్లా, ఏ.సి.పి లు, ఆర్.ఐ లు ఇతర అధికారులూ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మరొక మూడు రోజులు తేలిక పాటి వర్షాలు

**వాతావరణ విశేషాలు:**

1 ) కోస్తా ఆంధ్ర ప్రదేశ్ నుండి గుజరాత్ వరకు తెలంగాణ & అంతర్గత మహారాష్ట్ర మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ వరకు ద్రోణి విస్తరించి ఉంది.

2 ) నిన్న దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్ & పరిసర ప్రాంతాలలో మీద ఉన్న ఉపరితల అవర్తనం ఇప్పుడు తెలంగాణ & అనుకుని ఉన్న విదర్భ మీద సగటు సముద్ర మట్టానికి 1.5 & 3.1 కి.మీ ఎత్తు మధ్య ఉన్నది.

3 ) నిన్న దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్ నుండి ఉత్తర - ఉత్తర ప్రదేశ్ మధ్య ప్రాంతాల వరకు ఉన్న ద్రోణి ఇప్పుడు కోస్తా ఆంధ్ర ప్రదేశ్ నుండి ఉత్తరాఖండ్ వరకు , తెలంగాణ & అనుకొని ఉన్న విదర్భ, పశ్చిమ మధ్యప్రదేశ్ & పశ్చిమ ఉత్తర ప్రదేశ్ పై ఉన్న ఉపరితల అవర్తనం మీదగా సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో వ్యాపించి ఉన్నది .

**రాబోవు మూడు రోజులకు వాతావరణ సూచనలు :-**



ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ & యానాం ు

ఈరోజు , రేపు మరియు ఎల్లుండి :-

తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది.

ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది .

భారీ వర్షాలుఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది.

**దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ :-**

ఈరోజు , రేపు మరియు ఎల్లుండి :-

తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది.

ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది .

భారీ వర్షాలుఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది.

**రాయలసీమ :-**

**ఈరోజు , రేపు మరియు ఎల్లుండి :-**

తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది.

ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది .

భారీ వర్షాలుఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది.

# మంత్రి అమర్నాథ్‌కు విశేషాదరణ





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కసింకోట మండలం గొబ్బూరు గ్రామంలో పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ శుక్రవారం పాల్గొని లబ్ధిదారులకు హక్కు పత్రాలను అందజేశారు. పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు నిరంతరం ప్రజలతో మమేకమై ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా మంత్రి గుడివాడ అమర్నాథ్ నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి అడుగడుగునా విశేష స్పందన లభించింది..గొబ్బూరు గ్రామానికి చేరుకున్న అమర్ నాథ్ కు అక్కడి నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఒకపక్క సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందజేస్తూనే, వారి బాగోగులను కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక సమస్యలను ప్రజలు మంత్రి దృష్టికి తీసుకురాగా, అధికారులను పిలిచి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం వర్షాలు ఎక్కువగా కురుస్తున్నందువల్ల రోడ్ల నిర్మాణ పనులు చేపట్టలేక పోతున్నామని, వర్షాలు తగ్గిన వెంటనే రోడ్లు, కాలువల నిర్మాణ పనులు చేపడతామని అమర్నాథ్ తెలిపారు.

మంత్రి అమర్నాథ్ గడపగడపకు వెళుతున్న సమయంలో మళ్ళ యుగందేశ్వరరావు దంపతులు ఆయనను కలిసి తమ ఎనిమిదేళ్ల రోహిత్ పడుతున్న ఇబ్బందులు గురించి వివరించారు. రోహిత్ పుట్టినప్పటి నుంచి మాట్లాడలేక పోతున్నాడని వైద్యానికి నెలకి 15,000 రూపాయల వరకు ఖర్చు అవుతోందని, ప్రస్తుతం రోహిత్ కు వస్తున్న పింఛనును పెంచాలని, తమ కుమారునికి పూర్తి స్థాయి వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కొంత మొత్తాన్ని కేటాయించాలని వారు మంత్రి అమర్నాథ్ ను కోరారు. అలాగే 67 ఏళ్ల బొడ్డేడ జగన్నాథరావు పెరాల్సిస్ బ్రెయిన్ స్ట్రోక్ తో బాధపడుతున్నారని ఆయనకి వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కొంత మొత్తాన్ని కేటాయించాలని అతని కుటుంబ సభ్యులు అమర్నాథ్‌ను కోరగా అందుకు సంబంధించిన పత్రాలు సమర్పించాలని చెప్పారు. అదేవిధంగా అంగన్వాడి స్కూల్ ని సందర్శించి పిల్లలకు అమర్నాథ్ చేతుల మీదుగా అన్నప్రాసన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, కసింకోట జడ్పిటిసి దంతలూరి శ్రీధర్ రాజు, కసింకోట ఎంపిపి కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు, కసింకోట మండల పార్టీ అధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీనివాసరావు,మలసాల కిషోర్,రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పలక రవి, గొబ్బూరు సర్పంచ్ మల్ల నాగమణి-గోపి, , ఎంపీటీసీ గుండు నాగమణి-భూపతి, బుద్ధ శ్రీను, మాలినాయుడు, కసింకోట గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు ,పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# అంతరిక్ష పరిశోధనల్లో మరిన్ని విజయాలు



**విజయనగరం:** అంతరిక్ష పరిశోధనలలో భారతదేశం ముందు ఉండడం గర్వించదగ్గ విషయమని ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక సీతం కాలేజీలో నిర్వహిస్తున్న స్పేస్ వీక్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కళాశాల డైరెక్టర్ శశిభూషణరావు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి కళాశాల లో ఏర్పాటు చేసిన అంతరిక్ష పరిశోధన విషయాలను విపులంగా వివరించారు. ఆశాంతం తిలకించిన డిప్యూటీ స్పీకర్ అంతరిక్షంలో దేశం వేస్తున్న ముందడుగులు, శాస్త్ర సాంకేతిక రంగంలో సాధించిన విజయాలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఇస్రో శాస్త్రవేత్త, డిప్యూటీ స్పీకర్ కు పలు విషయాలను వివరించారు. అలాగే శిక్షణ పొందిన విద్యార్థులు కూడా వివిధ అంశాలపై సోదాహరణగా వివరించారు.పిఎస్ ఎల్ వి, చంద్రయాన్, మామ్ వంటి నమూనాలను ఆసాంతం పరిశీలించారు. అనంతరం మీడియాతో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ భవిష్యత్తులో అంతరిక్ష పరిశోధనలలో దేశం మరిన్ని విజయాలు సొంతం చేసుకోనున్నట్లు చెప్పారు. శ్రీహరికోట లోని అంతరిక్ష కేంద్రం శాస్త్రవేత్తలు, వారి బృందం మూడు రోజులపాటు సీతం కాలేజీలో స్పేస్ వీక్ నిర్వహించడం అభినందనీయమన్నారు. దీనిద్వారా అంతరిక్షంలో జరుగుతున్న పరిశోధనలు, సాధించిన విజయాలను ప్రతి ఒక్కరు తెలుసుకునే అవకాశం ఉందన్నారు. శనివారంతో ముగియనున్న స్పేస్ వీక్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని అంతరిక్ష విషయాలను తెలుసుకోవాలని అన్నారు. శాస్త్రవేత్తగా ఉన్న అబ్దుల్ కలాం దేశ అత్యున్నత పదవైన భారత రాష్ట్రపతి గా ఆయనకు గౌరవించడం శాస్త్రవేత్తల పట్ల ఉన్న విలువ ఎంతో స్పష్టమైందన్నారు. మానవ రహిత రోదశి యాత్రలు జరిపించి అవి విజయవంతమైతే, తర్వాత మరింత క్షుణ్ణంగా అధ్యయనం చేసేందుకు మనుషులను అంతరిక్షంలోకి పంపించే ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఆ విధంగానే గతంలో రాకేశ్ శర్మ, కల్పనా చావ్లా, సునీత విలియమ్స్ వంటి వారు అంతరిక్ష యానం చేసి రావడం గర్వకారణమన్నారు. వారందరినీ ఆదర్శంగా తీసుకొని రానున్న తరంలో పిల్లలు రోదశి యాత్రలపై ఉత్సుకత చూపాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణ్ రావు, ప్రిన్సిపల్ డి. వి. రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అరకు పార్లమెంట్‌లో బీజేపీ జెండా ఎగరాలి



**పాడేరు/అరకు, (విశాఖ సమాచారమ్):** ప్రతీ పల్లెల్లో ఇంటిపై కమలం పువ్వు జెండా ఎగరాలి కమలం స్టిక్కర్ ఇంటి గడపలో ఉండేలా కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ మహిళా నాయకురాలు మాజీ ఎంపీ కొత్తపల్లి గీత కార్యకర్తలు కు పిలుపునిచ్చారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకు వేలి బీజేపీ మండల అధ్యక్షులు స్వాభి రామ్ చంద్ర ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు అధ్యక్షతన పాడేరు, అరకు నియోజకవర్గాల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి బీజేపీ మహిళా నేత,మాజీ ఏం. పి,కొత్త పల్లి గీత పాల్గొన్నారు, వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో అరకు పార్లమెంట్ జిల్లా లో బీజేపీ జెండా ను ఎగరవేసేందుకు సన్నద్ధం కావాలని బీజేపీ నాయకులకు పిలుపు నిచ్చారు,గ్రామ స్థాయి నుంచి అసెంబ్లీ స్థాయి వరకు బీజేపీ పార్టీని మరింతగా బలోపేతం చెయ్యాల్సిన అవసరం ఉందని కోరారు, ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజల తరుపున పోరాటం చెయ్యాలని అన్నారు, రాష్ట్రం లో జరిగే ఏం. ఎల్. సి ఎన్నికలను బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్రతిష్టత్మకంగా తీసుకుందని, కావున ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఏం. ఎల్. సి ల గెలుపు కోసం కృషి చెయ్యాలని అన్నారు, ఈ కార్యక్రమం లో అరకు పార్లమెంట్ ఇంచార్జి పరశు రామరాజు, రాష్ట్ర కార్యదర్శి మతం శాంత కుమారి, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడ కృష్ణ రావు, గిరిజన మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జి కురుస రాజారావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు సల్లా రామకృష్ణ, డా రాఘవేంద్రరావు, మాజీ అసెంబ్లీ కన్వీనర్ వంతాల రామచందర్, అరకు ఎస్సి మోర్చా ఇంచార్జ్ కోనసీమ జోనల్ ఇంచార్జి రవికుమార్ పెనుమాక, ఎస్టీ మోర్చా రాష్ట్ర కోశాధికారి భారతి, సాగర ఏం. పి. టి. సి దేవదాసు. గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దోంబినాయుడు ,11 మండలాల అధ్యక్షులు,వివిధ మోర్చలు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాలను మరింత అందంగా తీర్చి దిద్దుతాం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మాడుగుల నియోజకవర్గం దేవరాపల్లి మండలం చింతలపూడి గ్రామ సచివాలయం పరిధిలో రెండవ రోజు చింతలపూడి వంతువానిపాలెం,కొత్తూరు,బోడి గరువు, నేరెళ్ళపూడి,కోరాడ గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రల్లో పాల్గొన్న మంత్రి పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలు చేశారు.

ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్న అనంతరం గ్రామస్థులతో మమేకమై వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు, ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయిలు ఏర్పాటు చేశామని, రోడ్ల నిర్మాణాలు చేపట్టామని, రానున్న రోజుల్లో మరింత అభివృధి చేస్తామని అన్నారు.

గిరిజన గ్రామాల్లో పర్యటించిన ఉపముఖ్యంత్రి ప్రతి ఒక్కరికి పలకరించి పథకాల అమలు తీరుపై అరా తీసి, వాటిపై అవగాహన కల్పించారు.

నాడు - నేడు 27 లక్షల రూపాయలతో ఆధునీకరించి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పనులను మంత్రి ప్రారంభించారు. అనంతరం పాఠశాల భవనాన్ని పరిశీలించి విద్యార్థుల యోగక్షేమాలు తెలుసుకున్నారు. పాఠశాల వాతావరణన్ని చూసిన మంత్రి ముత్యాల నాయుడు ఉపాధ్యాయులతో మళ్లీ చదువుకోవాలనిపించేల పాఠశాల వాతావరణం వుందని, ఉపాధ్యాయులకు కితాబు ఇచ్చారు.

**స్థానిక సమస్యల పై ప్రత్యేక దృష్టి.**

గిరిజన గ్రామాలకు ప్రస్తుత మంత్రి గతంలో జెడ్పీటీసీ ఉన్నప్పుడే వారి కష్టాలను కళ్లారా చూసి, వారికి రోడ్ల నిర్మాణం, త్రాగు నీటి కోసం బోర్లు ఏర్పాటు, సామాజిక భవనాలు, అంగన్వాడి కేంద్రాల ఏర్పాటు వంటి మౌళికసదుపాయాలు ఏర్పాటు చేశారని గిరిజనులు ముత్యాల నాయుడుని కొనియాడారు. ప్రతి గడప గడపకు పూలవర్షం కురిపించి పూలపై నడిపించారు.

ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు గారు, దేవరాపల్లి జెడ్పీటీసీ కర్రి సత్యం, గ్రామ ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# గృహ లబ్ధిదారులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం నగర పాలక సంస్థ గాజువాక జోన్ లో ఏ.పి.టిడ్కోచైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ అధికారిక పర్యటనలో భాగముగా డిసెంబర్ 21 వ తారీఖు నాటికి లక్షా యాభై వేలు టిడ్కో గృహాలను లబ్ధిదారులు కు అందించాలని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చెయ్యాలనే దిశగా జి.వి.యమ్.సి పరిధిలో భానోజితోట,పేద గంట్యాడ పరవాడలలో ఏ.పి.టిడ్కో గృహ సముదాయాలలో జరుగుతున్న నిర్మాణ పనులను జోనల్ కమిషనర్ సింహాచలం తో కలిసి పరిశీలిన. కార్యక్రమములో భాగముగా ఛైర్మెన్ ని జోనల్ కమిషనర్ పి.సింహాచలం దుశ్శాలు వాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రం మొత్తము మీద అక్టోబర్ డిసెంబర్ నెలాఖరు 2022 నాటికి వివిధ కార్పొరేషన్లు మరియు మునిసిపాలిటీ లలో సుమారుగా 1.50 లక్షల టిడ్కో గృహ ప్రవేశాలకు సంబందించి చేయబోతున్నటువంటి ముందస్తు కార్యాచరణను గురుంచి జోనల్ కమిషనర్ కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారితో చర్చించడం జరిగింది.తదుపరి ఛైర్మెన్ కి జోనల్ కమిషనర్ కి జి.వి.యం.సి పరిధిలో ఈ అక్టోబర్ మరియు డిసెంబర్ నెలాఖరునాటికి 13 లోకేషన్స్ లలో 7064 గృహాలను లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధం చేస్తున్నామని అందులో అక్టోబర్ నెల లో పరవాడలో 512 అగణంపూడి 320 మొత్తము 832 గ్రుహాలతో పాటు మిగిలిన రెండు వేలు గృహాలను లబ్దిదారులకు ప్రారంభోత్సవమునకు అందించే దిశగా నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు తగు కార్యాచరణ చేస్తున్నామని ఇంజనీరింగ్ అధికారులు తెలియజేయడం జరిగింది.అనంతరం భానోజితోట టిడ్కో హౌసింగ్ ప్రాజెక్ట్ కు సంబందించి అప్రోచ్ రోడ్ విషయమై జోనల్ కమిషనర్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ వారితో కూలంకషంగా చర్చించడం జరిగింది అనంతరం వారు ఈ యొక్క ప్రతిపాదనను తప్పనిసరిగా చేపడతామని ఛైర్మెన్ కి తెలియజేయడం జరిగింది.కార్యక్రమంలో భానిజితోట, పెద గంట్యాడ పరవాడ లో నిర్మాణం జరుగుతున్నటువంటి ఇళ్లకు సంబందించి (హౌసింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్) యొక్క పనుల పురోగతినీ సంభందిత ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బందితో కలిసి పర్యటించి తదుపరి వారితో సంయుక్తంగా చర్చించడంతో పాటుగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణీతకాలవ్యవధిలోపల ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేసి చేయవలసిన హౌసింగ్ మురుగు నీటి శుద్ధి (ఎస్ టి పి ) ఇన్ఫ్రాస్ట్రక్చర్ ( రోడ్లు మంచినీటి డ్రైనేజీ ఎలక్ట్రికల్ ) అన్ని పనులు పూర్తి చేసి అన్ని సదుపాయాలతో ఇళ్లను లబ్దిదారులుకు అందించాలని అధికారులుకు ఏజేన్సీ సిబ్బందికి ఆదేశించడమైనది.ఇప్పటికే రాష్టంలో గత మూడు నెలల్లో విజయనగరం ఉమ్మడి తూర్పు గోదావరి ఉమ్మడి వెస్ట్ గోదావరి ఉమ్మడి నెల్లూరు ఉమ్మడి కర్నూల్ జిల్లాలో ఇప్పటికే ఏభై వేలు గృహాలు అందించడం జరిగింది తదుపరి ఈ అక్టోబర్, నవంబర్ డిసెంబర్ నెలల్లో ప్రభుత్వం నిర్దేశించిన ఒక లక్షా యాభై వేల ఇళ్లను లబ్దిదారులకు అందించే కార్యక్రమము చేపట్టడం జరుగుతుందని అని తెలియజేయడం జరిగింది.పర్యావరణం పరిరక్షణలో భాగముగా బయో ఫెన్సింగ్ విధానములో టిడ్కోగృహ సముదాయలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని జోనల్ కమిషనర్ వారికి కోరడం జరిగింది దీనిపై వారు స్పందిస్తూ తప్పకుండా ఈ కార్యక్రమాన్ని చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది.అదే విధముగా లబ్దిదారులకు రుణాల మంజూరు కల్పించే విషయములో యూ.సి.డి డిపార్ట్మెంట్ అధికారులు టిడ్కో అధికారులు కలిసి సమన్వయముతో పనిచేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ బొడ్డు నరసింహమూర్తి టిడ్కో సూపరింటెండింగ్ ఇంజనీర్.నరసింహ మూర్తి,ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ .డి.సుధాకర్ ,యూ.సి.డి ఎ.పి.డి వారి సిబ్బంది,సి.ఎల్.టి.సి కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారు వారి సిబ్బంది పాల్గొన్నారు.






VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,